జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనం శ్రేయస్సే మా బాధ్యత

విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 01 సంచిక : 286, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం -16 - ఫిబ్రవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## కోడలికి హెచ్ఐవీ వైరస్ ఉన్న ఇంజెక్షన్.. యూపీలో దారుణం




- అదనపు కట్నం కోసం అత్తింటివారి దుశ్చర్య
- వైద్య పరీక్షల్లో మహిళకు హెచ్ఐవీ సోకినట్లు నిర్ధారణ
- పోలీసులను ఆశ్రయించిన బాధితురాలి కుటుంబం

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం




- యూఎస్ ఆర్మీలో ట్రాన్స్ జెండర్లపై బ్యాన్
- సైన్యంలోకి ఎంపిక చేయకుండా ఆదేశాలు
- ఇప్పటికే ఉన్నవాళ్లను కొనసాగిస్తామని వెల్లడి

## ముగింపు దశకు మహా కుంభమేళా... యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన




- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

## వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్ స్పందన






- ఇటీవల వల్లభనేని వంశీ అరెస్ట్
- దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీని అరెస్ట్ చేశారన్న లోకేశ్
- తప్పు చేసిన వైసీపీ నేతలు తప్పించుకోలేరని స్పష్టీకరణ

అమరావతి : గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు.

## ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు: సీఎం చంద్రబాబు

### సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నాంసమావేశంలో విద్యాశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ

- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం
- నెల్లూరు జిల్లా కందుకూరులో సీఎం చంద్రబాబు పర్యటన - కందుకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న సీఎం
- నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టం
- ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం
- రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం




అమరావతి : : ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు పర్యటించారు. కందుకూరులో మిగతా..2లో

## నరేంద్ర మోదీ కులంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... స్పందించిన కిషన్ రెడ్డి




- 1994లోనే మోదీ కులాన్ని బీసీలో చేర్చారన్న కిషన్ రెడ్డి
- అప్పుడు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని వెల్లడి
- రేవంత్ రెడ్డి బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శ

## 'స్థానికం'లో బీసీ మంత్రం.. రేవంత్ వ్యూహం ఫలించేనా?

- రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం
- ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కారు వేసిన అడుగులు కేవలం ఒకటి మాత్ర మే.
- పైగా విపక్షాల నుంచి వ్యతిరేక ప్రచారం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో
- రేవంత్‌రెడ్డి తీసుకున్న టర్న్ సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి
- ప్రభుత్వ పనితీరుపైనే ఎన్నికలు జరుగుతాయి



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం.. బీసీ మంత్రం పఠిస్తోంది. బీసీలను తనవైపు తిప్పుకొనే ప్రయత్నాలను కూడా ముమ్మరం చేసింది. ఈ క్రమం లో ఇటీవల విడుదల చేసిన కుల గణన లెక్కలను బట్టి.. రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేసిన విషయం తెలిసిందే. ఇక, దీనిని బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశ పెట్టి.. మిగతా..2లో

## ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంపై భట్టివిక్రమార్క వ్యాఖ్యలు




- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందన్న ఉపముఖ్యమంత్రి
- పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్న భట్టివిక్రమార్క
- ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వ్యాఖ్య

## ఇండియా కూటమి కొనసాగాలి.. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో వెల్లడి




న్యూఢిల్లీ : : వరుసగా మూడు పర్యాయాలు కేంద్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని, దాదాపు 11 ఏళ్లుగా దేశాన్ని అప్రతిహతంగా పాలిస్తున్న ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి దేశంలోని పార్టీలన్నీ ఒక్క తాటిపైకి వచ్చాయి. తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలు 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ పేరుతో అన్ని పార్టీ జట్టు కట్టాయి. ఈ పార్టీలన్నీ కలిసి 2024లో ఎన్డీఏకు వ్యతిరేకంగా బరిలోకి దిగినా విజయం మాత్రం సాధ్యం కాలేదు. అయితే చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లను సాధించాయి.

## "లవ్ జిహాద్" కు వ్యతిరేకంగా మహారాష్ట్ర సర్కార్ అడుగులు.. డీజీపీ నేతృత్వంలో కమిటీ..!




న్యూఢిల్లీ : మరో సంచలన నిర్ణయానికి సిద్ధమవుతోంది మహారాష్ట్ర ప్రభుత్వం. "లవ్ జిహాద్" కు వ్యతిరేకంగా చట్టం చేయబోతోంది. మహారాష్ట్ర రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నేతృత్వంలో లవ్ జిహాద్ పై రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ లవ్ జిహాద్‌కు సంబంధించిన అన్ని చట్టపరమైన, సాంకేతిక అంశాలను చర్చించి ఒక నివేదికను రూపొందించి, ఈ నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది. మహారాష్ట్రలో పెరుగుతున్న లవ్ జిహాద్ సంఘటనలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది. లవ్ జిహాద్, మోసపూరిత, బలవంతపు మతమార్పిడులను ఆపడానికి మిగతా..2లో

## నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం... రేవంత్ రెడ్డి వివరణ




- నరేంద్ర మోదీని నేను వ్యక్తిగతంగా తిట్టలేదన్న రేవంత్ రెడ్డి
- మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పినట్లు వెల్లడి
- బీసీలపై చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలన్న ముఖ్యమంత్రి

## జగన్ 'వ్యూహం' .. సక్సెస్ అయ్యేనా ..!

### అయితే.. అడుగులు నెమ్మదిగా పడినప్పటికీ.. వ్యూహం మాత్రం జోరుగానే

- గత ఎన్నికల సమయంలో సామాజిక వర్గాల చూసుకుంటే.. కాపులు వైసీపీకి దూరమయ్యారు
- వీరు దూరం అవకుండా జగన్ అనేక ప్రయత్నాలు చేశారు
- కాపుల ఓటు బ్యాంకు మాత్రం వైసీపీ వైపు పడకపోవడం గమనార్హం
- కాపులకు పదవులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్న చర్చ



అమరావతి : వైసీపీ అధినేత జగన్.. రాజకీయ అడుగులు నెమ్మదిగా పడుతున్నాయి. అయితే.. అడుగులు నెమ్మదిగా పడినప్పటికీ.. వ్యూహం మాత్రం జోరుగానే ఉందన్న ప్రచారం జరుగుతోంది. గత ఎన్నికల సమయంలో సామాజిక వర్గాల చూసుకుంటే.. కాపులు వైసీపీకి దూరమయ్యారు. వీరు దూరం అవకుండా జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. కాపు ఉద్యమ నాయకులను తనవైపు తిప్పుకొన్నారు.

# కోడలికి హెచ్ఐవీ వైరస్ ఉన్న ఇంజెక్షన్.. యూపీలో దారుణం

న్యూఢిల్లీ : అదనపు కట్నం కోసం ఓ కుటుంబం దారుణానికి తెగబడింది.. కొత్త కోడలిని నిత్యం వేధింపులకు గురిచేసింది. హెచ్ఐవీ బాధితుడికి ఉపయోగించిన సిరంజీతో కోడలికి బలవంతంగా ఇంజెక్షన్ చేసింది. దీంతో ఆమె హెచ్ఐవీ బారిన పడింది. దీనిపై పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదుకు తిరస్కరించడంతో బాధితురాలి కుటుంబం కోర్టుకెక్కింది. చివరకు న్యాయస్థానం ఆదేశాలతో బాధితురాలి అత్తింటివారిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్ లోని సహరన్ పూర్ లో చోటుచేసుకుందీ దారుణం. బాధితురాలి కుటుంబం వెల్లడించిన వివరాల ప్రకారం.. 2023 ఫిబ్రవరిలో సహరన్ పూర్ కు చెందిన యువతికి హరిద్వార్ కు చెందిన యువకుడికి వివాహం జరిగింది. ఈ వేడుక కోసం రూ.45 లక్షలు ఖర్చు చేసినట్లు బాధితురాలి తండ్రి చెప్పారు. రూ.15 లక్షల కట్నంతో పాటు కారును బహుమతిగా ఇచ్చినట్లు తెలిపారు. అయితే, అదనంగా మరో పది లక్షలు, పెద్ద కారు తీసుకురావాలని అత్తింటివారు తమ కూతురుని వేధించారని చెప్పారు. పెళ్లి జరిగిన తర్వాతి రోజు నుంచే వేధింపులు ప్రారంభమయ్యాయని ఆరోపించారు. మార్చిలో తన కూతురు పుట్టింటికి వచ్చేసిందని, మూడు నెలల తర్వాత పెద్ద మనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని చెప్పారు. ఆ తర్వాత అల్లుడు తన కూతురును కాపురానికి తీసుకెళ్లాడని వివరించారు. అప్పటి నుంచి వేధింపులు మరింత ఎక్కువయ్యాయని, శారీరకంగా, మానసికంగా తన కూతురుపై దాడి జరిగిందని తెలిపారు. 2024 మే నెలలో తన కూతురుకు ఆమె భర్త, అత్త, ఇతర కుటుంబ సభ్యులు బలవంతంగా హెచ్ఐవీ సోకిన నీడిల్ తో ఇంజెక్షన్ చేశారని ఆరోపించారు. దీంతో తన కూతురు హెచ్ఐవీ బారిన పడిందని కోర్టుకు తెలిపారు. కాగా, కోర్టు ఆదేశాలతో బాధితురాలి భర్త, అత్త, ఆడపడుచు, ఆమె భర్తలపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు.

# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ : అమెరికాలో స్త్రీ, పురుషులకు మాత్రమే గుర్తింపు ఉంటుందని, మరో జెండర్ ను గుర్తించబోమని ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ప్రకటించారు. తాజాగా ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ఆర్మీలోకి ట్రాన్స్ జెండర్లను ఎంపిక చేయబోమని స్పష్టం చేశారు. ఈమేరకు సైన్యంలో ట్రాన్స్ జెండర్ల ఎంట్రీపై నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని ట్రంప్ చెప్పారు. ట్విట్టర్ వేదికగా యూఎస్ ఆర్మీ ఈ విషయాన్ని వెల్లడించింది. సైన్యంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో లింగ మార్పిడికి అనుమతించబోమని స్పష్టం చేసింది. లింగ మార్పిడి ఆపరేషన్లకు సంబంధించి ప్రస్తుతం ప్రాసెస్ లో ఉన్న దరఖాస్తులను అన్నింటినీ నిలిపివేస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే సైన్యంలో విధులు నిర్వహిస్తున్న ట్రాన్స్ జెండర్లు పూర్తికాలం సేవలందించవచ్చని పేర్కొంది. కాగా, ప్రభుత్వ పథకాలు, ఇతర సందర్భాలలో పౌరుల నుంచి స్వీకరించే దరఖాస్తులలో జెండర్ కాలమ్ లో ఆడ, మగ మాత్రమే ఉంటుందని, థర్డ్ జెండర్ కు అవకాశం లేదని ట్రంప్ ఇటీవల వెల్లడించారు. మహిళల క్రీడలలో ట్రాన్స్ జెండర్లు పాల్గొనడాన్ని నిషేధించారు.

## ముగింపు దశకు మహా కుంభమేళా...

# యోగి ఆదిత్యనాథ్‌కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన

న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళా ముగింపు దశకు చేరుకున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కీలక సూచన చేశారు. కుంభమేళాను పొడిగించాలన్నారు.మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలి వస్తున్నారు. నిన్న సాయంత్రానికి 50 కోట్ల మంది భక్తులకు పైగా పుణ్యస్నానాలు ఆచరించినట్లు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం తెలిపింది. కుంభమేళాకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు.ఈ నేపథ్యంలో అఖిలేశ్ యాదవ్ మాట్లాడుతూ, కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాకు హాజరయ్యేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారని తెలిపారు. కుంభమేళా ఈ నెల 26తో ముగియనుందని, దీనిని మరికొన్ని రోజుల పాటు కొనసాగిస్తే బాగుంటుందని అఖిలేశ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. అలా చేస్తే అందరూ పుణ్యస్నానాలు ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గతంలో మహా కుంభమేళా 75 రోజుల పాటు కొనసాగేదని, ఈసారి తగ్గించారని అన్నారు. చాలామంది కుంభమేళా సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించాలని కోరుకుంటారని, కానీ వ్యవధి తక్కువగా ఉండటంతో అందరికీ సాధ్యం కావడం లేదని అన్నారు. అందుకే మరిన్ని రోజులు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు.

# నరేంద్ర మోదీ కులంపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు... స్పందించిన కిషన్ రెడ్డి

హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి రేవంత్ రెడ్డి అలా మాట్లాడటం సరికాదని అన్నారు. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. 1994లోనే నరేంద్ర మోదీ కులాన్ని బీసీల్లో చేర్చారని చెప్పారు. అప్పుడు గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల్ కమిషన్ సిఫార్సులను తొక్కిపెట్టిందని ఆయన అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకే మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసిందని ఆయన అన్నారు. అరవై ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా కుల గణన ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. కుల గణనలలో అవకతవకలు జరిగాయని బీసీ సంఘాలే ఆరోపణలు చేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో ఇప్పుడు బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పైనే ఎక్కువ వ్యతిరేకత ఉందని కిషన్ రెడ్డి అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ పేరుతో ఇచ్చిన హామీని అమలు చేయలేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఆయన అన్నారు. ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసే స్థోమత కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. పలు యూనివర్సిటీలను అప్ గ్రేడ్ చేస్తామని చెప్పి విస్మరించారని మండిపడ్డారు.

# ఇండియా కూటమి కొనసాగాలి.. మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో వెల్లడి

మొదటి పేజి తరువాయి

ఇండియా కూటమిలోని వివిధ పార్టీల మధ్య లుకలుకలు ఉన్నా ఎన్డీఏను నిలువరించడానికి కలిసి కట్టుగా పనిచేశాయి. అయితే లోక్‌సభ ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకపోవడంతో ఆ తర్వాత కూటమిలోని పార్టీలన్నీ ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్నాయి. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా బరిలో దిగి బీజేపీ లాభపడేలా వ్యవహరిస్తున్నాయి. దాంతో ఇండియా కూటిమి ఉంటుందా.. చెల్లాచెదురు అవుతుందా..? అనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఇండియాటుడే-సీ ఓటర్ సంయుక్తంగా 'మూడ్ ఆఫ్ ది నేషన్" సర్వేను నిర్వహించాయి.ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 మధ్య 1,25,123 మంది ఓటర్లను ఈ సర్వేలో భాగంగా ప్రశ్నించారు. ఈ సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి ఇండియా కూటమిలోనే కొనసాగాలని సూచించారు. 26 శాతం మంది ఆ అలయెన్స్ అనవసరం అని భావించారు. ఇక ఈ కూటమికి రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని అత్యధికంగా 24 శాతం మంది అభిప్రాయపడ్డారు. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నాయకురాలిగా ఉండాలని 14 శాతం మంది చెప్పారు. ఆ తర్వాత స్థానాల్లో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ (6 శాతం) ఉన్నారు. కేజ్రీవాల్ ఇండియా కూటమికి నాయకత్వం వహించాలని 9 శాతం మంది, అఖిలేష్ యాదవ్ నాయకత్వం వహించాలని 6 శాతం మంది కోరుకుంటున్నారు. ఇదిలావుంటే తాజా సర్వే ప్రకారం.. ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 343 సీట్లు (2024 ఎన్నికల్లో 292) వస్తాయని, ఇండియా కూటమికి 188 సీట్లు (2024 ఎన్నికల్లో 232 సీట్లు) వస్తాయని అంచనాలు వెల్లడయ్యాయి.

# "లవ్ జిహాద్" కు వ్యతిరేకంగా మహారాష్ట్ర సర్కార్ అడుగులు.. డీజీపీ నేతృత్వంలో కమిటీ..!

మొదటి పేజి తరువాయి

ఒక చట్టం తీసుకురాబోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. దీనికోసం రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసి, లవ్ జిహాద్, మోసం మరియు బలవంతపు మతమార్పిడిపై చర్యలను సూచించే చట్టాన్ని రూపొందిస్తుంది. ఈ విధంగా, లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా చట్టం చేసిన దేశంలో పదవ రాష్ట్రంగా మహారాష్ట్ర అవతరిస్తుంది.ఇప్పటివరకు, దేశంలోని తొమ్మిది రాష్ట్రాలు లవ్ జిహాద్‌కు వ్యతిరేకంగా చట్టాలు తీసుకువచ్చాయి. ఉత్తరప్రదేశ్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, జార?ండ్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు లవ్ జిహాద్ నిరోధక చట్టాలను అమలు చేశాయి. ఌ

అదే విధంగా, బీజేపీ నాయకుడు, మంత్రి నితేష్ రాణేతో సహా రాష్ట్రంలోని వివిధ హిందూ సంస్థలు మహారాష్ట్రలో లవ్ జిహాద్ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో మత మార్పిడిపై ఫిర్యాదులు వచ్చిన తర్వాత, దేవేంద్ర ఫడ్నవీస్ అసెంబ్లీలో దీనికి వ్యతిరేకంగా చట్టం చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అధ్యక్షతన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, మైనారిటీ అభివృద్ధి శాఖ కార్యదర్శి, చట్టం మరియు న్యాయ శాఖ కార్యదర్శి, సామాజిక న్యాయం, ప్రత్యేక సహాయ శాఖ కార్యదర్శి, హోం శాఖ కార్యదర్శి, హోం శాఖ (చట్టం) కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేస్తుంది. లవ్ జిహాద్, మోసపూరిత, బలవంతపు మత మార్పిడులకు పరిష్కారాలను సూచిస్తుంది. ఇతర రాష్ట్రాల్లో ఈ చట్టాన్ని అధ్యయనం చేస్తుంది. ఈ కమిటీ చట్టాన్ని రూపొందించడంతోపాటు చట్టపరమైన అంశాలను కూడా అధ్యయనం చేస్తుంది.

# ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరులో మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, దూబగుంటలో గ్రామస్థులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే: కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని ముఖ్యమంత్రి అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తినాల్సి వస్తుందని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.నెలలో ఒక్కరోజు కేటాయించండి: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగం కావాలని మీ దగ్గరికి వచ్చానన్న సీఎం, స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు.చెత్తను పునర్వినియోగం చేసేందుకు: నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్: ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు.సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా: ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నాం: గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలోచనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. అంతకుముందు కందుకూరు చేరుకున్న సీఎంకు మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వాగతం పలికారు.

# 'స్థానికం'లో బీసీ మంత్రం..రేవంత్ వ్యూహం ఫలించేనా?

మొదటి పేజి తరువాయి



ఆమోదించే దిశగా కూడా కార్యాచరణ ప్రారంభమైంది. అనంతరం.. దీనిని కేంద్రానికి పంపనున్నారు. అక్కడ కూడా ఆమోదం పొందితే.. చట్టంగా మారి అమలు ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఇదంత తేలికగా అయ్యే ప్రక్రియ కాదు. తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారుకు సహకరించి.. బీసీల బిల్లుకు ఆమోదం తెలిపేంత ఉదారత కేంద్రంలోని మోడీ సర్కారుకు ఉంటుందని ఊహించలేం. సో.. ఇది కేవలం శాసన సభలో ఆమోదం అయితే పొందొచ్చు కానీ.. కేంద్రంలో ఆమోదం అంటే.. కేవలం మాటలకే పరిమితం కానుందన్న వాదన వినిపిస్తోంది. ఇదిలావుంటే.. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందే వరకు కూడా.. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే యోచన కనిపించడం లేదు. ఇదిమరింత విచిత్రం. ఎందుకంటే.. రిజర్వేషన్ ప్రకటించినంత మాత్రాన.. అది ఆమోదం పొందాల్సిన అవసరం కేంద్రం వద్ద ఉంది. సో.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కారు వేసిన అడుగులు కేవలం ఒకటి మాత్ర మే. కాబట్టి.. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాకే.. ఎన్నికలకు వెళ్తామని ఆయన చెబుతున్నా.. దాని వల్ల ప్రయోజనం లేదని పరిశీలకులు చెబుతున్నారు. శాసన సభలో ఆమోదం పొందినా.. అదికేంద్రం వద్ద కూడా ముద్ర వేయించుకోవాల్సి ఉంటుందని.. కేవలం అసెంబ్లీలో ఆమోదం తెలిపి.. దీనిని తాయిలంగా చూపించి స్థానిక ఎన్నికలకు వెళ్లినా ప్రయోజనం ఉండదని చెబుతున్నారు. పైగా విపక్షాల నుంచి వ్యతిరేక ప్రచారం ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో ..రేవంత్‌రెడ్డి తీసుకున్న టర్న్ సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీసీలకు రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచారన్న ప్రచారం జరుగుతున్నా.. ఇదిఎప్పుడు 4అమలవుతుంది? అమలైనా.. ప్రభుత్వ ఉద్యోగాలకు, ఉపాధికి వర్తింపజేస్తారా? అన్న ప్రశ్నలు తెరమీదికి వస్తున్నాయి. సో.. ఎలా చూసుకున్నా.. బీసీ రిజర్వేషన్ కోసమే స్థానిక ఎన్నికలను నిలుపుదల చేయడం సరికాదని..ప్రభుత్వ పనితీరుపైనే ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. పాలనకే ప్రజలు మొగ్గు చూపుతారని చెబుతున్నారు.

# జగన్ 'వ్యూహం' .. సక్సెస్ అయ్యేనా ..!

మొదటి పేజి తరువాయి



అంతేకాదు.. వారితో జనసేన పార్టీపై విమర్శలు కూడా చేయించారన్న వాదన ఉంది. అదే సమయంలో ముద్రగడ పద్మనాభం వంటి కాపు ఉద్యమకారులను పార్టీలో చేర్చుకున్నారు. ఎన్నికల ప్రచారం బాధ్యతలను కూడా అప్పగించారు. అదేసమయంలో కాపు సంక్షేమ సేన అధ్యక్షులు మాజీ ఎంపీ హరిరామ జోగయ్య కూడా.. పరోక్షంగా వైసీపీకి సహకరించారన్న విమర్శలు వచ్చాయి. ఇక, ఇంత చేసినా కాపుల ఓటు బ్యాంకు మాత్రం వైసీపీ వైపు పడకపోవడం గమనార్హం. ఇక, ఆ తర్వాత.. కాపు నాయకులు కూడా. పార్టీకి రాంరాం చెప్పారు.కొందరు దూరంగా ఉండగా.. మాజీ మంత్రి ఆళ్ల నాని వంటి వారు వైసీపీకి దూరమయ్యారు. తాజాగా ఆళ్ల టీడీపీ కండువా కప్పుకొన్నారు. కట్ చేస్తే.. మరోవైపు కాపు ఓటు బ్యాంకు పూర్తిగా జనసేనకు అనుకూలంగా మారిందన్న వాదన కూడా బలపడుతోంది. %--%ఇప్పటికిప్పుడు పవన్ పై వ్యతిరేకత పెరగదు. ఇప్పటి వరకు వచ్చింది ఒక్క చాన్సే కదా! - అనే పాజిటివ్ టాక్ పవన్ విషయంలో వినిపిస్తోంది. అంటే.. ఎలా చూసుకున్నా.. జగన్ కు కాపుల మద్దతు దూరమవుతోందని స్పష్టంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే కాపులను మచ్చిక చేసుకునేందుకు జగన్ ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగం గానే కాపులకు పదవులు ఇచ్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారన్న చర్చ తెరమీదికి వచ్చింది. దాడిశెట్టి రాజా, కురసాల కన్నబాబు వంటివారికి తాజాగా పదవులు ఇవ్వడం.. వారికి పార్టీలో ప్రాధాన్యం పెంచడం వంటివి కాపులను బుజ్జగించేందుకేనని అంటున్నారు పరిశీలకులు. కానీ, గ్రౌండ్ లెవిల్లో చూసుకుంటే.. కాపుల మనసులో పవన్ గూడుకట్టుకుని ఉండడం.. ఆయనపై ఎక్కడా వ్యతిరేకత లేకపోవడం.. వంటివి జగన్ వ్యూహానికి బెడిసి కొడుతున్నాయి. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# వల్లభనేని వంశీ అరెస్ట్ పై మంత్రి నారా లోకేశ్ స్పందన

మొదటి పేజి తరువాయి



గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

**లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు**

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# ఇతర రాష్ట్రాలతో పోలుస్తూ తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంపై భట్టివిక్రమార్క వ్యాఖ్యలు



హైదరాబాద్ : ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్థి రంగం ఆశించిన స్థాయిలోనే ఉందని ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. హైదరా బాద్‌లోని నోవాటెల్‌లో ఐజీబీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలు పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించినట్లు చెప్పారు.మూసీ సుందరీకరణ పనులు చేపట్టామని ఆయన అన్నారు. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఈవీ పాలసీని తీసుకువచ్చామని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపులు ఇచ్చామని వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయని అన్నారు.ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా నిర్మించాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావాన్ని చెప్పేందుకే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చుకున్నట్లు చెప్పారు.

# నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యల దుమారం... రేవంత్ రెడ్డి వివరణ



హైదరాబాద్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం మీద తాను చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు, బీసీ సంఘాల నేతలు విమర్శలు చేస్తుండటంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. నరేంద్ర మోదీపై చేసిన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఢిల్లీలో తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని అన్నారు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పానని వెల్లడించారు. ఆయన పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నట్లు తెలిపారు. కానీ తన వ్యాఖ్యలను కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలపై ప్రధాన మంత్రికి చిత్తశుద్ధి ఉంటే జనగణనలోనే కులగణన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించామని ఆయన అన్నారు. ఇందులోని వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ లేదా కమిటీ వేసి ప్రజలకు సంక్షేమ ఫలాలు ఎలా చేరువ చేయాలనే అంశంపై కసరత్తు చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణలో జరిగిన కుల గణన దేశానికి రోడ్డు మ్యాప్ అన్నారు. కుల గణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ చెప్పినట్లుగా కచ్చితంగా చేస్తానని ఆయన అన్నారు. రాహుల్ గాంధీతో జరిగిన భేటీలో మంత్రివర్గ విస్తరణ అంశం చర్చకు రాలేదని స్పష్టం చేశారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును తీసుకువస్తామని అన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




శింగనమల నియోజకవర్గం /నార్పల ఫిబ్రవరి 15( జనం న్యూస్) నార్పల మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలోను మరియు పాత బస్టాండ్ నందు రాష్ట్రంలో జరుగుతున్న సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఇచ్చిన పిలుపుమేరకు నార్పల మండల ఎస్సై సాగర్ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై సాగర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆరు రకాలుగా



ఉంటాయని, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ ఆప్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, అప్లికేషన్ ఫైల్స్ ఫ్రాడ్, కొరియర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ తదితర సైబర్ నేరాలను అరికట్టాలంటే అపరిచిత వ్యక్తుల నుంచి ఓటిపి అని అడిగినప్పుడు ఎవరూ కూడా ఓటిపిని చెప్పొద్దని, ఎవరికైనా అనుమానం వస్తే 1930 కి కాల్ చేసి జాగ్రత్త పడమని ప్రజలకు సూచించారు. ఆన్లైన్లో మోసాలు ఎక్కువగా జరుగుతున్నవని, లోన్ యాప్ ల ద్వారా చాలా మోసాలు జరుగుతున్నవని, ఫేక్ ఆప్ లు సెల్ ఫోన్ లో ఇన్స్టలేషన్ చేసుకోవడం ద్వారా కూడా మోసాలు ఎక్కువగా ఉంటున్నాయని వీటి ద్వారా అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ చలపతి, రేరాజు, కానిస్టేబుల్స్ అనిల్, అమర్, సాకే హరి, సుంకయ్య, రాఘవేంద్ర, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ ఎస్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్



శింగనమల మండల(జనం రిపోర్టర్ ): కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ నరసింహ రాజు తెలియజేశారు.పాఠశాల ఆవరణం శుభ్రం చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,ఎంఆర్సీ సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,జెడ్.పి.హెచ్.ఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ విగ్రహ ఏర్పాటుకు 75 వేల రూపాయల విరాళం






వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):విరాళం ఓ మహత్తర కార్యం. ప్రతిఫలాపేక్ష లేని త్యాగం. కీర్తి కండూతి లేకుండా చేసేదే ఈవిరాల కార్యక్రమం అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడిన ఉట్కూరు మండలం చిన్న పొర్ల గ్రామ ప్రజలు.శివాజీ విగ్రహానికి .75,000/- విరాళం ఇచ్చిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి మరాఠా యోధుడ,భవాని మాత చేత వీర ఖడ్గం ఉంది నా గమ్యం, గమనం హిందుత్వమని నినాదించి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి ఛత్రపతి శివాజీ గా ఎదిగిన శివాజీ షాహాజి భోంసలే విగ్రహం ప్రతిష్టాపనకు ఉట్కూరు మండలం చిన్న పొర్ల గ్రామ ప్రజలమైన మేము ఆపద్బాంధవుడు,అపరభగీరథ శాలి,దానగుణం కలిగిన మహనీయులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారిని విరాళం కోరగా ఆయన తన విరాళ గుణంతో ఒక్క మాట కూడా ఆలోచించకుండా ఇట్టి విగ్రహ ప్రతిష్టాపనకు రూపాయలు 75,000/- లను విరాళంగా ఇచ్చి తన మానవత్వ గుణాన్ని విరాళా సహృదయాన్ని మరోసారి నిరూపించుకున్నారు. కష్టాలలో ఉన్నవారికి తమ పక్క నుండి భుజం తట్టి వెన్నంటే ఉండి తమ కష్టాలలో ఆదుకునే ఆపద్బాంధవుడు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి అని ఇట్టి గ్రామ ప్రజలు కొనియాడారు. మక్తల్ నియోజకవర్గ అభివృద్ధి పథంలో నడిపేందుకు మరియు తమ నియోజకవర్గ ప్రజలు కష్టనష్టాలను తెలుసుకొని వాటిని నిలువరించేందుకు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి గారు ఎన్నడూ మన వెంటే ఉంటారని గ్రామ ప్రజలు చెప్పడం జరిగినది. ఒక్క విగ్రహ ప్రతిష్టాపన మాత్రమే కాకుండా దేవాలయా లకు మరియు విపత్కర పరిస్థితుల్లో నిలువ నీడలేని వారికి కూడా అన్నివేళలా తాను అండగా ఉండి నియోజకవర్గ ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ అందరితో కలిసి పోయే వ్యక్తి మన బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గారు అని చిన్నపోర్ల గ్రామ ప్రజలు తెలియజేశారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేవుడిచ్చిన ఈ జీవితాన్ని ప్రతి ఒక్కరికి సహాయం అందించేందుకు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని అన్నారు.

# నార్పలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర





శింగనమల నియోజకవర్గం / నార్పల / ఫిబ్రవరి 15(జనం న్యూస్) మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం పైన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి గంగావతి మండల ప్రజా పరిషత్ కార్యాలయం పైన ఉన్న అపరిశుభ్రతను స్వయంగా చీపురు పట్టి పరిశుభ్రంగా చేశారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును ప్రతి నెల మూడవ శనివారం రోజున చేపడతామని మండల అభివృద్ధి అధికారి గంగావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





శింగనమల నియోజకవర్గం / ఫిబ్రవరి 15( జనం న్యూస్) సింగనమల, మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్ పరిధిలోను మరియు , నందు రాష్ట్రంలో జరుగుతున్న సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ జగదీష్ ఐపిఎస్ ఇచ్చిన పిలుపుమేరకు సింగనమల, మండల సీఐ, కౌలుట్లయ్య,,ఎస్సై,విజయ్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలు ఆరు రకాలుగా ఉంటాయని, డిజిటల్ అరెస్ట్, ఫేక్ లోన్ ఆప్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, అప్లికేషన్ ఫైల్స్ ఫ్రాడ్, కొరియర్ ఫ్రాడ్, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ తదితర సైబర్ నేరాలను అరికట్టాలంటే అపరిచిత వ్యక్తుల నుంచి ఓటిపి అని అడిగినప్పుడు ఎవరూ కూడా ఓటిపిని చెప్పొద్దని, ఎవరికైనా అనుమానం వస్తే 1930 కి కాల్ చేసి జాగ్రత్త పడమని ప్రజలకు సూచించారు. ఆన్లైన్లో మోసాలు ఎక్కువగా జరుగుతున్నవని, లోన్ యాప్ ల ద్వారా చాలా మోసాలు జరుగుతున్నవని, ఫేక్ ఆప్ లు సెల్ ఫోన్ లో ఇన్స్టలేషన్ చేసుకోవడం ద్వారా కూడా మోసాలు ఎక్కువగా ఉంటున్నాయని వీటి ద్వారా అందరూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




ఆత్మకూరు వనపర్తి ప్రతినిది(జనం రిపోర్టర్ ):ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. 60 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టులను తోటి విద్యార్థులకు బోధించారు. కరస్పాండెంట్ గా రవిచరణ్, ప్రిన్సిపల్ గా వర్షిని, ఒకరోజు పాఠశాలలో సమర్థవంతంగా తమ విధులు నిర్వహించారు. మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ విధులను చక్కగా నిర్వహించారు. ఈ స్వయం పరిపాల దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ గా అమూల్య, డీఈవో గా,ప్రసన్న కుమార్, ఉప విద్యాధికారిగా తేజ, ఎంఈవో గా నిఖిల్ వ్యవహరించారు. ఉత్తమ విద్యా బోధన చేసిన వారికి పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ లత, అభిలాష, గంగాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కర్మ ఫలం ఒదిలించుకోవటం తరం కానిది జాగ్రత్త !!!

నార్పల,(జనం రిపోర్టర్ ):కర్ణుడి రథచక్రం భూమిలో ఇరుక్కుపోవడంతో రథం దిగి దాన్ని సరిచేయడం ప్రారంభించాడు. ఆ సమయంలో అతడు ఆయుధాలు లేకుండా ఉన్నాడు... శ్రీకృష్ణుడు వెంటనే కర్ణుని బాణంతో చంపమని అర్జునుని ఆదేశించాడు.భగవంతుని ఆజ్ఞను పాటించిన అర్జునుడు కర్ణుని లక్ష్యంగా చేసుకుని ఒకదాని తర్వాత ఒకటి బాణాలు ప్రయోగించాడు. కర్ణుడు నేలపై పడిపోయాడు. మరణానికి ముందు నేలమీద పడిన కర్ణుడు శ్రీకృష్ణుడిని ఇలా అడిగాడు, "నీవేనా ప్రభూ ఇలా చేసింది ? ఇది నీ న్యాయమైన నిర్ణయమేనా! నిరాయుధుడిని చంపమని ఆజ్ఞ ఇచ్చావా". సచ్చిదానందమయుడైన శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి, "అర్జునుని కొడుకు అభిమన్యుడు కూడా పద్మవ్యూహంలో నిరాయుధుడై ఉన్నాడు, అందరూ కలిసి నిర్దాక్షిణ్యంగా అతన్ని చంపినప్పుడు, అందులో నువ్వు కూడా ఉన్నావు కర్ణా. అప్పుడు నీ జ్ఞానం ఎక్కడ ఉంది, అప్పుడు అభిమన్యుడు నిరాయుధుడుగా ఉన్నాడని ఇది అధర్మం అని ఎప్పుడు అనిపించలేదా కర్ణా, ఇది కర్మ ప్రతిఫలం. ఇదే న్యాయం" అన్నాడు కృష్ణ పరమాత్మ.కావున మిత్రులారా! ఆలోచనాత్మకంగా పని చేయండి. ఒకరి బలహీనతను ఉపయోగించుకోకండి. అదే కర్మ భవిష్యత్తులో మీ కోసం వేచి ఉంటుంది మరియు అది మీకు దాని ప్రతిఫలాన్ని ఇస్తుంది. ఏ విత్తు నాటితే ఆ మొక్క మొలుస్తుంది గోడకు కొట్టిన బంతి తిరిగి వచ్చినట్టు. రామాయణ, భారతం మొదలగు ఇతిహాసాలు, చరిత్ర, కథలు, పురాణాలు చూసినా అదే బోధ పడుతుంది. కర్మ ఎవరిని వదిలిపెట్టదు.

# బీసీ లోన్ల ఎంపిక ప్రక్రియ సోమవారం నుండి ప్రారంభం - ఎంపీడీవో గంగావతి



శింగనమల నియోజకవర్గం / నార్పల/ ఫిబ్రవరి 15( జనం న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు రాష్ట్రంలో బీ.పి.ఎల్ కుటుంబాలకు చెందిన బీ. సీ, ఈ బీసీ, రెడ్డి కమ్మ, కాపు, కుమ్మరి, శాలివాహన నిరుద్యోగ అభ్యర్థులకు లోన్ల కొరకు ఆన్లైన్లో అప్లై చేసుకున్న వారందరికీ సోమవారం నుండి మంగళవారం (18.02.2025 - 19-02-2025) వరకు ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి మరియు సంబంధిత బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో ఎంపిక ప్రక్రియ నిర్వహించబడును అని మండల అభివృద్ధి అధికారి గంగావతి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, పప్పూరు మరియు గూగుడు, కెనరా బ్యాంక్,చియ్యేడు, వెంకటాంపల్లి, బ్యాంక్ ఆఫ్ బరోడా, కేశేపల్లి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నార్పల పరిధిలో ఉన్న బ్యాంకులకు తెలిపిన తేదీల యందు సంబంధిత బ్యాంకుల పరిధిలో నమోదు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు తప్పకుండా హాజరుకావాలని తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే సమయంలో అభ్యర్థులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, చదువుకు సంబంధించిన సర్టిఫికెట్లు తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. మీ బ్యాంకుకు సంబంధించిన తేదీల యందు రానిచో తరువాత రోజు వచ్చినా అర్జీని పరిగణలోకి తీసుకొనబడదని మండల అభివృద్ధి అధికారి గంగావతి తెలిపారు.

# రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలి



బాపట్ల :-(జనం రిపోర్టర్ ):రేపటితరం కోసం ఆహ్లాదకరమైనవాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్ రావు తోట తోటలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టణాల్లో, పల్లెల్లో, ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రైవేటు సంస్థలలో, రైల్వే స్టేషన్ ల్లో, ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారన్నారు. ప్రతిరోజు గృహాలలో పరిశ్రమల్లో హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాల ను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించా లన్నారు. మున్సిపాలిటీల్లో, పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించ డానికి మూడు రకాల డస్ట్ బిన్లనుగృహాలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మనం మనుగడకు పెను ప్రమాదంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు. 32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పీ. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.



# సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వే



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):బాపట్ల జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వేను 3 రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లో సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల సర్వేను పూర్తి చేయడానికి తీసుకోవలసిన చర్లలపై అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సూక్ష్మ ,చిన్న, మధ్యతరగతి పరిశ్రమల సర్వే ను డ్రై మోడ్ లో చేపట్టాలని అధికారులకు సూచించారు. సర్వే జాబితాలో ఉన్న డూప్లికేట్ పేర్లనువేరుచేసిన జాబితాలనుఎంపీడీఓ లకు ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలు సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వే చేపట్టడానికి సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తి చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి బి. శ్రీనివాసరావు, గ్రామ సచివాలయం వార్డు సచివాలయం ఇంచార్జ్ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# అడవి గ్రామ పంచాయతీ లో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



(జనం రిపోర్టర్ ): కార్యక్రమం లో పాల్గొని పారిశుధ్య కార్మికులకు నూతన యూనిఫాం, రక్షణ కిట్లు పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటిన డిపిఓ కె.ఎల్.ప్రభాకరరావు, ఎంపిడిఓ బి. బాబురావు,ఈ కార్యక్రమం లో ఇఓపిఆర్ ఆర్డీ ఐనంపూడి శ్రీనివాసరావు, ఎం.ఆర్.సి శశి కిరణ్, పంచాయతీ కార్యదర్శులు విజయసారథి, బాబురావు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):అడవి గ్రామ పంచాయతీ లో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొని పారిశుధ్య కార్మికులకు నూతన యూనిఫాం, రక్షణ కిట్లు పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటిన డిపిఓ కె.ఎల్.ప్రభాకరరావు, ఎంపిడిఓ బి. బాబురావు,ఈ కార్యక్రమం లో ఇఓపిఆర్ ఆర్డీ



ఐనంపూడి శ్రీనివాసరావు, ఎం.ఆర్.సి శశి కిరణ్, పంచాయతీ కార్యదర్శులు విజయసారథి, బాబురావు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని

**జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఆదేశాలతో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీస్ అధికారులు**

**బాపట్ల పట్టణపోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నావారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్**



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ):-ఫిబ్రవరి 14న శుక్రవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు. బాపట్ల పట్టణంలోని మున్నావారిపాలెంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ పాల్గొన్నారు. ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించి ఆ ప్రాంతంలో నివాసముండే చెడు నడత కలిగిన వ్యక్తులు యొక్క సమాచారాన్ని ప్రజల నుండి సేకరించారు.అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ప్రజల యొక్క సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, రోడ్డు భద్రతా నియమాల గురించి, హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు స్థానికంగా జరుగుతున్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారాన్ని తెలుసుకునేందుకు జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ ఆదేశాలతో "పల్లెనిద్ర" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను దృష్టికి తీసుకొని వస్తే వాటిని చట్ట పరిధిలో పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న వారి గురించిన సమాచారం తెలపాలని సూచించారు. చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు పోలీస్ శాఖకు అందించాలని కోరారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. ఇటీవల జరిగిన అనేక రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వారే ఎక్కువ శాతం మృత్యువాత పడుతున్నారన్నారు. దీనికి ప్రధాన కారణం వారు హెల్మెట్ దరించకపోవడమేనన్నారు. హెల్మెట్ ధరిస్తే తల మెడ భాగాలకు రక్షణ కల్పిస్తుందన్నారు. తద్వారా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉంటుందని తెలియజేశారు.పల్లె నిద్ర కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తోపాటు బాపట్ల పట్టణ సీఐ రాంబాబు ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ గంట చాలా విలువైనది.... డి సి హెచ్ ఎస్ డాక్టర్ శేషు కుమార్...



బాపట్ల జిల్లా :- (జనం రిపోర్టర్ ):పట్టణంలోని ఏరియా హాస్పిటల్ నందు జరిగిన ఓ ప్రత్యేకమైన కార్యక్రమంలో బాపట్ల జిల్లా డి సి హెచ్ ఎస్ డాక్టర్ శేషు కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారికి ఆ గంట చాలా విలువైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు 40కె ఇంజక్షన్ అందుబాటులో ఉంచారని ఒక్కో ఇంజక్షన్ ఖరీదు సుమారు 45 వేల రూపాయలని మాట్లాడారు. ఎడమ దవడ వైపు నొప్పి, ఎడమ చేయి జాలుగా, ఛాతిలో నొప్పిగా ఉండడం వంటి లక్షణాలు ఉన్నప్పుడు గ్యాస్ ప్రాబ్లం అని నిర్లక్ష్యం చేయకుండా ఏరియా హాస్పిటల్ నందు ఈసీజీ తదితర పరీక్షలు చేయించుకుని గుండెను భద్రంగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ను ఆవిష్కరించి రోగులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సిద్ధార్థ్, డాక్టర్ బాలసుధ, డాక్టర్ రత్నాంజలి, నర్సింగ్ సూపరిండెంట్ వరలక్ష్మి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ పను



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):బాపట్ల పట్టణం లోని శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ పనులలో భాగంగా గర్భాలయం నిర్మాణమునకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారి చేతుల మీదుగా విజయవాడ దుర్గ గుడి శివాలయం, వెంకటపాలెం వెంకటేశ్వర స్వామి ఆలయం, అన్నవరం సత్యనారాయణ స్వామి దేవాలయం మరియు ఇతర ప్రముఖ దేవాలయాలు నిర్మాణం చేసిన నటరాజన్ గణేశన్ కి వర్క్ అగ్రిమెంట్ మరియు అడ్వాన్స్ .12,00116/- ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి,కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక శ్రీ ఏ. బి. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రేపల్లె నందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర- కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో స్వచ్ఛ ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తదుపరి అధ్యాపకులు, విద్యార్థులు కలసి తమ తమ తరగతి గదులను శుభ్రపరచి పొడి చెత్తను నీలం రంగు డబ్బాలలో సేకరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ . రవి చంద్ర కుమార్ గారు అధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వహనా కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ దాసు మాట్లాడుతూ, ఇదే విధంగా విద్యార్థులు తమ ఇంటి పరిసరాలు కూడా శుభ్రపరుచుకోవాలని సూచించారు. వ్యర్థ్యాలను తడి మరియు పొడిగా విభజించి వేరు వేరు డబ్బాలలో సేకరించుకోవాలని విద్యార్థులను కోరారు.స్వర్ణ ఆంధ్రా -స్వచ్ఛ ఆంధ్రా కమిటీ సభ్యులైన డాక్టర్ ఎమ్ బుజ్జి బాబు మాట్లాడుతూ, ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు మొదలు పెట్టిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు తప్పకుండా పాటించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆంగ్ల అధ్యాపకులు కే. బాల గురవయ్య, ఐ.క్యూ.ఏ.సీ కోర్డినేటర్ డాక్టర్ ఎమ్ నర్సయ్య, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్న కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## మృత్యుంజయులు కండి అవయవ దానం ద్వారా మృత్యువును జయించవచ్చు.



బాపట్ల జిల్లా :(జనం రిపోర్టర్ ):మృత్యుంజయులు కండిలిఅవయవ దానం ద్వారా మృత్యువును జయించవచ్చుప్రకృతి సూత్రాన్ని అంది పుచ్చుకొని, మానవులు అవయవ దానం చేసి మరణించిన తర్వాత కూడా జీవించాలని అవయవ దాతల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి పిలుపునిచ్చారు. శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆయన డాక్టర్ వైఎస్ కృష్ణమూర్తి స్మా రక ఉపన్యాసం చేశారు.రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేహదానం వైద్యరంగంలోపరిశోధనలకు ఊతమిస్తుంది, నూతన ఆవిష్కరణలకు దారితీస్తుందని అన్నారు. ఎందరో అభాగ్యులు అవయవదానం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. కనుక అవయవదానం మన సామాజిక బాధ్యత అని ఆయన చెప్పారు.ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డబ్లు జి కె మూర్తి మాట్లాడుతూ డాక్టర్ కృష్ణమూర్తి విద్య, వైద్య రంగాల్లో బాపట్లకు విశేషమైన సేవలందించారన్నారు. బాపట్ల ను విద్యా కేంద్రంగా తీర్చిదించడానికి పటిష్టమైన పునాదులు వేశారని చెప్పారు.



కార్యక్రమంలో ఇంకా బాపట్ల ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టరు కె సిద్ధార్థ, గుంటూరు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ తాతా సేవా కుమార్, పి ఎస్ కే విద్యాసంస్థల చైర్మన్ పేరలి సునీల్ కుమార్ తదితరులు ప్రసంగించారు. సభకు ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఇంకా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె. శ్రీహరిరావు, విశ్రాంత అధ్యాపకులు గోరంట్ల శాంతరామ్, జి.వి సుబ్రహ్మణ్యం, గురజాల శ్రీనివాసరావు, చిత్రకారుడు జీవి, ప్రసన్నాంజనేయులు, వాసుదేవరావు, ఇక్కుర్తి శ్రీనివాస్, కరణం రవీంద్ర, పువ్వాడ బసంత్ కుమార్, తులసి చంద్రశేఖర్, సత్యనారాయణ, చినభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం



రేపల్లె (జనం రిపోర్టర్ ):అభివృద్ధి అంటే ఒక్క టీడీపీ ప్రభుత్వం లోని సాధ్యపడుతుందనిలి టిడిపి నాయకుడు మరియు జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య చేసిలి చూపిస్తున్నారు. మండలంలోని అముదాలపల్లి పంచాయితీలో నూతనలి సిసి రోడ్లు వేయించారు మరియు త్రాగు నీటి కొరకు పైపులైన్లు వేయించారులి. ఈరోజు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మరియు వారిలి సోదరుడు టిడిపి నాయకుడులి అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు అముదాలపల్లి నుండిలి బాలవారిపాలెం కి వెళ్లే రహదారికి రోడ్డుకు ఇరువైపులా ముళ్ళలి చెట్లు పెరిగి ప్రజలకులి ఇబ్బందికరంగా ఉండటంతో జెసిపి సహాయంతో ముళ్ళ చెట్లనులి తొలగిస్తున్నారులి అది రాజకీయ నాయకుల లక్షణం

## గ్రంథి. రవితేజ మీద చర్యలు తీసుకోండి. జిల్లా కలెక్టర్ నీ కోరిన అమీర్ హంజా



పొదిలి (జనం రిపోర్టర్ ):ఈరోజు ప్రకాశం జిల్లా కలెక్టర్ తమి మ్ అన్సరియా గారిని కలిసి దివ్యాంగుల సంక్షేమ శాఖ సీనియర్ సహాయకులు మరియు దివ్యాంగుల బాలుర వసతి గృహము ఇన్చార్జ్ వార్డెన్ గ్రంధి రవితేజ మీద ఫిర్యాదు చేసిన మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్ అమీర్ హంజా వివరాలలోకి వెళితే..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రకాశం జిల్లాలో చేపట్టడం జరుగుతుంది కానీ ప్రభుత్వాలు మారిన అధికారుల నిర్లక్ష్యం మరియు లెక్కలేని తనం వల్ల అర్హులైన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు దానికి ప్రధాన కారణం ప్రస్తుతం ప్రకాశం జిల్లా ఒంగోలు దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ సహాయకులు దివ్యాంగుల బాలుర వసతి గృహం ఇన్చార్జ్ వార్డెన్ గ్రంధి రవితేజ దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. దివ్యాంగుల బాలురవసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని తన సొంత ప్రయోజనాల కోసం వారిని వాడుకుంటూ సిబ్బందిని ఎప్పుడు పడితే అప్పుడు డ్యూటీల పేరుతో స్త్రీ,పురుషులు అనే తేడా లేకుండా తను పనిచేసే చోటే వారిని విధుల పేరున వాడుకుంటూ దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాడు. కొన్ని రోజుల్లో విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో వసతి గృహంలో విధులు నిర్వహించాల్సిన సిబ్బంది అక్కడ లేకపోవడంతో దివ్యాంగ విద్యార్థులను పట్టించుకోకపోవడం వారు స్కూలుకు వెళుతున్నారు లేదో వారికి ఎప్పుడు భోజనం పెడుతున్నారు వారు చదువుతున్నారా లేదా వారికి ట్యూటర్ సదుపాయం కల్పించారా లేదా..ఇలాంటి ఎన్నో ప్రశ్నలు దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి కోట్ల రూపాయలు వెచ్చించి రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా విద్యా, వసతి అందిస్తున్న తరుణంలో ఇలాంటి అధికారి పర్యవేక్షణలో దివ్యాంగ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు తమరు ఒకసారి దివ్యాంగుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసి దివ్యంగ విద్యార్థుల స్థితిగతులను క్షుణంగా పరిశీలించి సంబంధిత అధికారి మీద చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము..మరొక ముఖ్య విషయం ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం దివ్యాంగులకు యూనిక్ ఐ.డి.కార్డులను పంపిణీ చేయమని కొన్ని వేల కార్డులను ప్రకాశం జిల్లా ఒంగోలు దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయానికి పంపిస్తే వాటిని కాలయాపన చేస్తూ పంపిణీ చేయకుండా చేతగాని మాటలు చెబుతున్నారు దివ్యాంగులకు పంపిణీ చేయాల్సిన యు.డి.ఐ.డి.కార్డులు కార్యాలయంలో కొన్ని వేల కార్డులను పంపిణీ చేయకుండా ఈ గ్రంధి రవితేజ గారు మూలన పడేశారు అసిస్టెంట్ గారి దృష్టికి తీసుకువెళ్లిన రవితేజ ను అడగండి వారు మీ సమస్యలు పరిష్కరిస్తారని కార్యాలయానికి వచ్చిన ప్రతి ఒక్కరికి చెప్పటం ఏమిటో అర్థం కావడం లేదు ఇప్పటికైనా యు.డి.ఐ.డి.కార్డులను పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.ఇప్పటికే కొన్ని వేల కార్డులను దివ్యాంగుల సంక్షేమ శాఖ వారు మండల ఎం.పి.డి.ఓ.కార్యాలయాలకు పంపించి చేతులు దులుపుకున్నారు.కొన్ని చోట్ల అవి నేటికీ పంపిణీ కాలేదు ఆ విషయాలను అసిస్టెంట్ డైరెక్టర్గా దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడం లేదు.అర్హులైన దివ్యాంగులు గ్రామ,మండల,పట్టణ,నగరాలలో ఉన్న వారికి యూ.డి.ఐ.డి.కార్డులను పెన్షన్ పంపిణీ చేసే సచివాలయాల ద్వారా అవి అందజేయవచ్చు.కానీ దాని పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్న గ్రంధి.రవితేజ మాత్రం అవి మండలాలకు పంపించాం పంపిణీ వారే చూసుకుంటారు నాకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా చెబుతున్నారు. ప్రస్తుతం దివ్యాంగుల సంక్షేమ శాఖలో కొన్నివేల యూ.డి.ఐ.డి.కార్డులు కార్యాలయంలోనే స్టోర్ రూమ్ లో కట్టలు కట్టి పడేశారు. అర్హులైన దివ్యాంగులకు చేరాల్సిన యూ.డి.ఐ.డి.కార్డులు అలా మూలకు చేరటం గ్రంధి.రవితేజ నిర్లక్ష్యం కారణంగానే జరుగుతుంది.అడుగడుగున దివ్యాంగుల అభివృద్ధిని అడ్డుకుంటున్న గ్రంధి.రవితేజ మీద విచారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఇతనిపై పలు ఆరోపణలు ఉన్నాయని వాటిని కూడా పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జాతీయ విభిన్న ప్రతిభావంతుల హక్కుల సాధన ట్రస్ట్ చైర్మన్ %వీ%.సులోచన రాణి,ఎన్.వి.హెచ్.ఎస్.ఎస్.రాష్ట్ర అధ్యక్షులు షేక్.కాలేషా,దివ్యాంగుల విద్యార్థి విభాగం అధ్యక్షులు రాజేష్ పసుమర్తి,బానోతు.వెంకటేశ్వరరావు,రసూల్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

## రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించండి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల జిల్లా :-(జనం రిపోర్టర్ ):బాపట్ల, రేపటితరం కోసం ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక బాపట్ల పట్టణంలో 32వ వార్డు చంగల్ రావు తోట తోటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్నిజిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారము స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టణాల్లో, పల్లెల్లో, ప్రభుత్వ కార్యాల యాల్లో ప్రైవేటు సంస్థలలో, రైల్వే స్టేషన్ ల్లో, ఆర్టీసీ బస్టాండ్ లో శుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండే విధంగా ప్రతిరోజు పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారన్నారు. ప్రతిరోజు గృహాలలో పరిశ్రమల్లో హాస్పటల్లో వచ్చే వ్యర్థ పదార్థాల ను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించా లన్నారు. మున్సిపాలిటీల్లో, పల్లెల్లో ప్రజలు వ్యర్థ పదార్థాలను సేకరించ డానికి మూడు రకాల డస్ట్ బిన్లనుగృహలకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ప్లాస్టిక్ వస్తువులు వాడకం మానవజాతికి మనం మనుగడకు పెను ప్రమాదంగా ఉందని ఆయన అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన సూచించారు. 32 వార్డు చంగల్ రాయుడు తోటలో చెత్త నుండి సేకరించిన ఎరువు ద్వారా పూల మొక్కలు పండ్లతోటలను సాగుచేస్తున్న పుష్ప అనే మహిళ గృహాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. పుష్ప అనే మహిళను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పీ. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## పోషణ భి పఢాయి భి శిక్షణ కార్యక్రమం



పెదకాకాని(జనం రిపోర్టర్ ):ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ పెదకాకాని మండలంలోని వెనిగండ్ల జడ్పీహెచ్ స్కూల్ పోషణభి. పఢాయి భి. గురించి ఉద్దేశించి వేదికగా ప్రారంభించిన ఇంచార్జ్ హెచ్ఎం . ఫణి కిషోర్. ఎంఈఓ . ప్రధమ డిపార్ట్మెంట్ నుంచి స్వాతి ఐ సి డి ఎస్ అధికారి సి డి పి ఓ ఈ మూడు రోజులు ఐ.ఎఫ్.బి ఫైనల్స్ ఉపయోగించి ప్రారంభం బాల్య సంరక్షణ అభివృద్ధి ఈ సి సి ఈ పై తన బోధన విధానంపై అంగనవాడి కార్యకర్తలకు సూక్ష్మ పోషకాల లోపాలు పోషక ఆహారంపై అవగాహన కల్పించడమైనది దీంతోపాటు సాక్ష్యం అంగనవాడి పోషణ ఆవిష్కరణలో పోషణ ట్రాక్టర్లు ఎస్ యు డబల్యు ఎస్ ఏ ఎం గ్రోత్ మానిటరింగ్ గురించి శిక్షణ ఇవ్వడం అయినది ప్రైమరీ స్కూల్ సంసిద్ధతపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడమైనది వెనిగండ్ల హైస్కూల్లో సాంబశివరావు దివ్యాంగులపై కూడా వాళ్లకి శిక్షణ ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం. ఎంఈఓ. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మార్నింగ్ వాక్ తో కరీంనగర్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం



(జనం రిపోర్టర్ ):ఓటమి భయంతోనే కుల రాజకీయాలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసే వారిని నమ్మి మోసపోవద్దు- నరేందర్ రెడ్డిఓటమి భయంతోనే కొందరు కుల రాజకీయాలతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విమర్శించారు. విద్యాసంస్థల అధినేతగా ఎంతో మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దానని ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి కరీంనగర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో మార్నింగ్ వాక్ తో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా తాను సేవ చేస్తున్నానని తెలిపారు. సోషల్ మీడియాలో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



దుష్ప్రచారం చేసే వాళ్ళు ప్రజలకు ఏం సేవ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక్క పేద విద్యార్థిని చదివించారా?... నిరుద్యోగికి ఒక్కరికైనా ఉద్యోగం కల్పించారా అని ప్రశ్నించారు. ఓటమి భయంతోనే కుల రాజకీయాలతో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని, వారిని నమ్మి మోసపోవద్దని పట్టభద్రులను కోరారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీ గా ఆశీర్వదించాలని నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు..

## నేడు అమరచింతకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాక



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్ ):సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ నేడు అమరచింత పట్టడానికి రానున్నట్లు సిపిఎం నాయకులు జిఎస్ గోపి అజయ్ రాజు వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరచింతకు చెందిన జాన్ వెస్లీ సిపిఎం లో అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్ర కార్యదర్శిగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో నేడు అమరచింతలో ఆయనకు అభినందన సభను సిపిఎం పార్టీ ఏర్పాటు చేసింది. పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ముందర అభినందన సభ జరుగుతుందని నాయకులు తెలిపారు.

## కేశవ పల్లి తండా లో ఘనంగాసేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!

### బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు జరిపిన నవాబుపేట్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతా సింగ్ ..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబు పేట్ (జనం రిపోర్టర్ ):నవాబుపేట్ మండల పరిధిలోని కేశవపల్లి తండాలో సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని నవాబ్ పేట్ మండలం కేశపల్లి తండాలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, రాథోడ్ గీత సింగ్, మండల తాసిల్దార్ జయరాం, ఆధ్వర్యంలోవేడుకల్లో పాల్గొని, సంత్ సేవాలాల్ మహారాజ్ కు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్యఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలందరికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహనీయుడు చూపిన ఆదర్శమార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. యువజన సంఘాల నాయకులు కేశవ పల్లి తాండ నుండి బైక్ ర్యాలీ ప్రారంభించారు, తిమ్మారెడ్డిపల్లి, నవాబు పేట్, నవాబుపేట్ మండల కేంద్రంలోని తుల్జా భవాని మందిరంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్ పూజలు నిర్వహించారు, మండల తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడినుండి చిట్టిగిద్ద, కేశవపల్లి గ్రామాల నుండి తాండ వరకు గ్రామం కమిటీ పెద్దలు రాథోడ్ రమేష్ నాయక్, పాలత్య సంతోష్ నాయక్,ఆధ్వర్యంలోర్యాలీ నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో మండల పి ఏ సి ఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ పాలితే పాండు సీనియర్ నాయకుడు నాగిరెడ్డి, రాథోడ్ అనిల్ కుమార్, పాత్తే పండు, పాలిత్య నాగేష్, రమేష్ రాథోడ్ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ రవి, మాజీ , పాలత్య భిక్య, రాథోడ్ శ్రీనివాస్, కోలా శ్రీనివాస్ పాలత్య గణేష్ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు , గ్రామం ప్రజలు యువజన సంఘాల నాయకులు , గిరిజన సోదరసోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ఆదివారం - 16- ఫబ్రవరి-2025

## జాతీయ రహదారి భద్రతా మసోత్సవాలు

## విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం

యుక్త వయస్సులో నిబంధనలను తెలియచెయ్యడం వలన అవి వారి మెదడుపై బలంగా ప్రభావం చూపుతాయని భవిష్యత్తులో వారు ప్రమాదాల భారిన పడకుండా కాపాడటంతో పాటుగా వారు మిగిలిన వారిని కూడా చైతన్యవంతులను చెయ్యగలుగుతారు



బాపట్ల జిల్లా (జనం రిపోర్టర్ ): జాతీయ రహదారి భద్రతా మసోత్సవాల ముగింపు సందర్భంగా రోడ్డు భద్రత నిబంధనలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలను జిల్లా కలెక్టర్ శ్రీ జె. వెంకట మురళి అభినందించారు. స్థానిక బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు రవాణా శాఖ వారు నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు సర్టిఫికేట్స్ తో పాటు మెమెంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన పెంచడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. యుక్త వయస్సులో నిబంధనలను తెలియచెయ్యడం వలన అవి వారి మెదడుపై బలంగా ప్రభావం చూపుతాయని భవిష్యత్తులో వారు ప్రమాదాల భారిన పడకుండా కాపాడటంతో పాటుగా వారు మిగిలిన వారిని కూడా చైతన్యవంతులను చెయ్యగలుగుతారన్నారు. పిల్లలకు అర్హత కలిగిన వయస్సు వచ్చి డ్రైవింగ్ లైసెన్స్ పొందేవరకు వాహనాలు నడువుటకు అనుమతిని ఇవ్వవద్దని తల్లితండ్రులను ఈ సందర్భంగా ఆయన కోరారు. డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ టి.కె. పరంధామ రెడ్డి మాట్లాడుతూ తాము నిర్వహించిన ఈ వ్యాసరచన పోటీల్లో పి.శ్రీవల్లి(8 వ తరగతి) మొదటి బహుమతి, జె.షణ్ముఖ ప్రియ(9 వ తరగతి) రెండవ బహుమతి, టి. సన్నిధి(6 వ తరగతి) మూడవ బహుమతి మరియు ఎన్. మాధురి(7 వ తరగతి),పి.వర్షిక(5 వ తరగతి) లు కన్సోలేషన్ బహుమతులు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసన్న కుమారి, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పి. అంకమ్మరావు, రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఎ. నరేంద్ర కుమార్, బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాలు జి.హేమలత మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల గురుకుల పాఠశాలకు వీధిలైట్లు ఎక్కడ... రోడ్డు ఎక్కడ



శింగనమల నియోజకవర్గం / నార్పల/ ఫిబ్రవరి 15(జనం న్యూస్) మండల కేంద్రంలో వెలసిన మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారి అంతా గుంతల మయం. ఉన్న మట్టి రోడ్డు కాస్త గుంతలు గుంతలుగా ఏర్పడి కనీసం మోటారు సైకిలు కూడా వెళ్లలేని దుస్థితికి రహదారి ఉందని ఆ ఏరియా ప్రజలు వాపోతున్నారు. బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలకు వసతులు ఎన్ని ఉన్నా విద్యార్థులను చూడటానికి వారి తల్లిదండ్రులు నెలలో ప్రతి రెండవ ఆదివారం చూడటానికి వెొటారు సైకిలు వాహనమందు కూడా రాలేని విధంగా రోడ్డు ఉందని విద్యార్థినిల తల్లిదండ్రుల భావన. అలాగే దాదాపుగా 300 నుంచి 400 మంది విద్యార్థులు ఉన్న ఈ గురుకుల పాఠశాలకు వెళ్లే రహదారిలో వీధిలైటు గమనార్హం. సమయం రాత్రి 7:00 దాటిందంటే అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు కనపరాక, వీధిలైట్లు లేక పలు వాహనచోదకులు కిందపడి గాయాల బారిన పడటం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్ళు తెరిచి బాలికల గురుకుల పాఠశాలకు రోడ్డు వేయాలని అలాగే వీధిలైట్లను త్వరితగతిగా తల్లిదండ్రులు కోరుతున్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ఉపసర్పంచ్ అలం వెంకటనరసానాయుడు ...



నార్పల(జనం రిపోర్టర్ ): మండలం బొందలవాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉపసర్పంచ్ వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టారు. గ్రామంలోని అర్థిటి స్కూల్ పరిసరాలలో అపరిశుభ్రంగా ఉండడంతో వాటిని గుర్తించి అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అందరూ కలిసి శుభ్రం చేశారు. గ్రామంలో 36 ఇంకుడు గుంతలు మంజూరు కావడంతో ఇంకుడు గుంతలు తవ్వడాన్ని ప్రారంభించారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి చెత్త బండి వచ్చినపుడు వేస్తే ఎరువులు తయారు చేసేందుకు వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ పి డి చెన్నకేశవులు, ఎంపీడీవో గంగావతి, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది శంషాబాద్, అనిల్ , సునీల్, గంగాధర్ వార్డ్ మెంబర్ నందిని ,బాబు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## మహిళకు ప్రాణం పోసిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



మడకశిర (జనం రిపోర్టర్ ):చిత్తూరు జిల్లా పలుమానేరు మండలం కరిడి మడుగు గ్రామం ముత్యాలమ్మ మినిరత్నమ్ గర్భసంచిలో ఫైబ్రేడ్ యూటరస్ 5.5 కెజి ఉంది సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ కు సి ఎం సికి వెళ్ళారు ముత్యాలమ్మకు బ్రతకడాము కష్టం ఉంది అని డాక్టర్లు ఆమెకు తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి సర్జరీ సీనియర్ 40 సంవత్సరాల అనుభవం ఉండటంతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కలిశారు అనంతరం ఆమె బాధ గురించి క్లుప్తంగా వివరించారు వెంటనే ఆయన చొరవతో ఆపరేషన్ విజయవంతం కావడంతో కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి కి కృతజ్ఞతలు తెలిపారు ఆమె సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు ఈ విషయాన్ని చరవాణి ద్వారా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలియజేసారు

# పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల జోక్యం అవసరమా..?

**అభ్యర్థులు రాజకీయ పార్టీలను ఆశ్రయించడం అంటే అవినీతిని పెంచి పోషించడమే**

**-సమర్థత,వ్యక్తిత్వం,సామాజిక చింతన అభ్యుదయాలోచనలు గీటురాయి కావాలి**

**-వడ్డేపల్లి మల్లేశం**

కరీంనగర్,(జనం రిపోర్టర్ )దేశములోని వివిధ రాష్ట్రాలలో పట్టభద్రులు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్సీల ఎన్నిక సందర్భంలో రాజకీయ పార్టీలు అతిగా జోక్యం చేసుకోవడం అభ్యర్థులుగా పోటీ చేసే వాళ్లు కూడా రాజకీయ పార్టీలను ఆశ్రయించడం అంటే పరస్పర సహకారంతో అవినీతిని పెంచి పోషించడంతోపాటు ప్రైవేటీకరణను చట్టబద్ధం చేయడమే అని అర్థమవుతున్నది.కేంద్ర ప్రభుత్వంతో సహా దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా విద్య వైద్యాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తూ ప్రజల కొనుగోలు శక్తిని పెంచిన దాఖలా ఎక్కడైనా ఉందా? అంటే ప్రభుత్వాలు సంపన్న వర్గాల కోసం మాత్రమే పనిచేస్తూ ఆ క్రమంలో సంపన్న వర్గాలను అభ్యర్థులుగా ఎంపిక చేసి వారి నుండి లబ్ధి పొందడంతో పాటు అక్రమ సంపాదనకు తప్ప పోటీ పడుతున్న వ్యక్తి యొక్క వ్యక్తిత్వము సామాజిక చింతన, సమర్థత, అభ్యుదయ ధోరణులు ప్రభుత్వాలకు ఇతర రాజకీయ పార్టీలకు ఏనాడు పట్టింపు లేదు. అంటే వ్యవస్థ మారాలని, పేదరికం లేని, అసమానతలు కానరాని, విద్యా వైద్యం ఉచితంగా నాణ్యమైన స్థాయిలో ప్రజలకు ఇవ్వగలిగినటువంటి ప్రభుత్వాన్ని కొనసాగించడం అనేది ఏ రాజకీయ పార్టీకి ఇష్టం లేకపోవడమే కదా! . స్వతంత్రం వచ్చిన తొలినాళ్ల లో రాజకీయ రంగంలో కొన్ని విలువలు కనపడినవి కానీ ప్రస్తుతం అవి మచ్చుకు కూడా లేకపోగా రాజకీయ నాయకులే స్వయంగా అవినీతిని పెంచి పోషిస్తూ అధికార యంత్రాంగంలో అవినీతి పెరగడానికి దోహదపడుతూ స్వయంగా నేరస్తులు నేర చరిత్ర కలిగిన వాళ్ళై, మరికొందరు అత్యాచారాలు, హత్యలు చేసిన వాళ్లుగా చట్టసభల్లో కొనసాగుతున్నారంటే ఈ దేశంలోని రాజకీయ వ్యవస్థ సామాన్యుని ప్రశ్నలకు ఏం సమాధానం చెబుతుంది? అందుకే నేరస్తులతో ఏలబడే ప్రభుత్వం ప్రజల కోసం కాదు పెట్టుబడిదారుల కోసం అని ప్రజలు ఓటర్లు పట్టబద్రులు, ఉపాధ్యాయ శాసనమండలి స్థానాలకు ఓటు వేసే అభ్యర్థులు కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది. పార్టీల యొక్క ప్రలోభాలతో ఆకర్షణతో తమ వ్యక్తిత్వాన్ని ఆలోచనలను మార్చుకోవాల్సిన అవసరం సభ్యులకు లేదు. మరొక విషయం సామాజిక సమీకరణాల నేపథ్యంలో కూడా ఆధిపత్య వర్గాలకు మాత్రమే అనాదిగా అధికారంలో కొనసాగుతూ ఉంటే ఎలాంటి రిజర్వేషన్ సౌకర్యం లేనటువంటి బీసీ వర్గాలు పార్టీ నాయకత్వం యొక్క దయాదాక్షిన్యం పైన ఆధారపడిన కారణంగా చట్టసభలలో నామమాత్రంగానే ఉండడం విచారకరం. ఇలాంటి పరిస్థితి లోపల కూడా ఇటీవల కాలంలో ముఖ్యంగా బీసీ స్పృహ బాగా పెరిగిపోవడం వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ నాయకులు కార్యకర్తలు కూడా ఆత్మా వ లోకనం చేసుకుంటున్న కారణంగా పార్టీలను ధిక్కరించి బీసీ ఉద్యమ వైపు వస్తున్న సందర్భాలను చూడవచ్చు. మరొకవైపు బీసీ ఉద్యమకారులు వేసే ప్రశ్నలకు అనేకమంది ఆధిపత్య కులాలకు చెందిన వాళ్లు సమాధానమిచ్చిన సందర్భంలో మీ బీసీ వర్గాలకు చెందిన వాళ్లు ఓట్లేస్తేనే కదా మేము గెలిచేది మీ స్పృహ ఉంటే మీ ఓట్లు మీకే వేసుకుంటే మేము కాదన్నామా? మమ్ములను నిందించడం దేనికి? అని జవాబిస్తున్న విషయాన్ని గమనిస్తే నిజంగా బీసీ వర్గాలకు సోయి స్పృహ లేదు అని తెలిసిపోతున్నది. దానికి కావాల్సింది చైతన్యం, ధిక్కారస్వరం, ప్రతిఘటన తత్వం, నాయకత్వ లక్షణాలు, అధికారం పైన కాంక్ష ప్రధానమైనవి అని బీసీ లోకం గుర్తించాలి.

**రాజకీయ పార్టీల జోక్యం అనవసరం**

ఇప్పటికే కుళ్ళి కంపు కొడుతున్నటువంటి అవినీతిలో కూరుకుపోయిన రాజకీయ చట్రంలోని వాళ్ళు త మను తాము ప్రక్షాళన చేసుకోవడం ద్వారా జనజీవన స్రవంతిలో చేరవలసిన బదులు పట్టభద్రులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో కూడా రాజకీయ పార్టీలు జోక్యం చేసుకోవడం తమ తరపున అభ్యర్థులను నిలబెట్టడానికి గెలిపించుకోవడానికి పాకులాడడం స్వచ్ఛందంగా వృత్తిపరమైన సమర్థత తో పాటు విద్యావేత్తలను ఎన్నుకోవలసిన సందర్భంలో రాజకీయాలతో ముడిపెడితే గెలిచేవారు ఏ వర్గ ప్రయోజనం కోసం పని చేస్తారో అర్థం చేసుకోవచ్చు.ముఖ్యంగా శాసనమండలికి ఎన్నికయ్యే ఎమ్మెల్సీలు విద్యావంతులు మేధావులు ఉపాధ్యాయులు సమాజం గూర్చి పూర్తి అవగాహనతో పాటు అసమానతలు అంతరాలపైన స్పష్టమైనఅవగాహన కలిగి ఉండాలి కానీ రాజకీయ పార్టీ రంగు అద్దడం అవివేకం..స్వతంత్రంగా మేధావులుగా సమర్థులైన ఉపాధ్యాయ ప్రతినిధిగా ఉన్నప్పుడు సాధారణ పాలన అంశాలతో పాటు విద్య, ఉద్యోగము, ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ నిర్మూలన ,యువజన విధానము, అంతరాలు లేని సమానత్వం, ప్రభుత్వ రంగంలో విద్య, విద్య కై హెచ్చు బడ్జెట్, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం లాంటి అంశాల పైన ప్రధానంగా చర్చించడానికి అవకాశం ఉంటుంది. సమాజాన్ని అన్ని కోణాలలో అధ్యయనం చేయడం ద్వారా పెట్టుబడిదారీ విధానాన్ని కూడా ప్రశ్నించడంతోపాటు క్రమంగా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను సామ్యవాద తరహా ప్రభుత్వ ఏర్పాటుకు అనుగుణంగా తీసుకురావడానికి కృషి చేసే క్రమంలో ఈ ఎమ్మెల్సీలు మిగతా ఎమ్మెల్సీలకు చట్టసభల్లోని శాసనసభ్యులకు ఆదర్శంగా ఉండవలసి ఉంటుంది. అలాంటప్పుడు రాజకీయ పార్టీలతో సంబంధం ఉంటే మనసు విప్పి మాట్లాడగలరా? ప్రభుత్వాన్ని ప్రశ్నించగలరా? ధిక్కారస్వరాన్ని వినిపించగలరా? ఆలోచించుకోవాలి. అన్ని సామాజిక సమీకరణాలను పరిశీలించి రాజ్యాధికారానికి అందరూ సమాన అర్హులేననే ఉద్దేశంతో రాజ్యాంగం ఇచ్చినటువంటి స్ఫూర్తి మేరకు చట్టసభల గడప దాటని వాళ్లను ఇలాంటి ఎన్నికల్లో గెలిపించుకోవడానికి ఆ వర్గాలకు చెందిన వాళ్లు విద్యావంతులు ఉద్యోగులు, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు స్పష్టమైన ఆలోచన చేయాలి. సభలు సమావేశాలలో చర్చించాలి తమ పట్టును నిలబెట్టుకోవాలి.బీసీలు 60 శాతం ఉండి కూడా కొన్ని సభలలో నామమాత్ర%శీ% కూడా లేకపోవడం చూస్తే సిగ్గుపడాల్సి వస్తుంది. ఇలాంటి విషయాల పైన సామాజిక అవగాహన గల వాళ్లు సమాజాన్ని చైతన్యవంతం చేయడం ద్వారా ఇలాంటి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పార్టీలను ధిక్కరించి స్వతంత్ర అభ్యర్థులుగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలి. అభ్యర్థులు కూడా స్వతంత్రంగా పోటీ చేయడానికి ఇష్టపడ్డప్పుడు నిజమైన పోటీ ఉంటుంది అప్పుడు సమర్థులైన వాళ్ళు ఎన్నుకోబడడానికి ఆస్కారం కలదని గుర్తించడం చాలా అవసరం.అందుకే రాజకీయ పార్టీలు ఇలాంటి ఎమ్మెల్సీ ఎన్నికలలో జోక్యం చేసుకోకపోవడమే మంచిది నిజమైన సమర్థులైన వాళ్ళు ఎన్నుకోబడడానికి ఆస్కారం ఉంటుంది గనుక.

## పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: దౌల్తాబాద్(జనం రిపోర్టర్ ):వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజక వర్గం దౌలతా బాద్ మండలం గోకా ఫసల్వాద్ గ్రామంలో 2017 సంవత్సరంలో పిడుగు పడి తల్లి తండ్రులు (వెంకటప్ప, గోవిందమ్మ) ఇద్దరినీ కోల్పో యిన ఇద్దరు చిన్నారులకు ప్రభుత్వం అందజేషిన 9.50 తొమ్మిది లక్షల యాభై వేల రూపాయల ఫిక్స్ డిపొసిట్ ఖాతా పుస్తకాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చిన్నారులకు అందజేశారు.శనివారము కలెక్టర్ ఛాంబర్ నందు గోకా ఫసల్వాద్ గ్రామం లో తల్లి తండ్రిని కోల్పోయి అనాథ లు గా మిగిలిన చిన్నారులు పవన్ 9 సం , అర్చన 4 సం వయస్సు గల చిన్నారులకు . 9.50 తొమ్మిది లక్షల యాభై వేల రూపాయల ఫిక్స్ డిపోసిట్ ఖాతాలో ప్రతి నెల వచ్చే ఇంట్రస్ట్ అమౌంట్ నెల వారి కర్చుల కోసం వారి వారి ఖాతా లో జమ అయ్యే విదంగా ఏర్పాటు చేశామన్నారు. అదేవిదంగా సెంట్రల్ డిపార్టుమెంటు స్పానసర్ స్కీం ద్వార ప్రతే నెల వచ్చే 4000/- రూ .లు కూడా వారి ఖాతా నందు జమ చేయడము జరుగుతుందని తెలిపారు. ఈ సందర్బంగా కలెక్టర్ పిల్లల తో బాగా చదువుకొవాలని, నోట్ బుక్స్, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ట్రిని కలెక్టర్ ఉమహరతి, డి సెక్షన్ సుపరింటేన్డేంట్ వెంకటేశ్వరి , పిల్లల నాన్నమ్మ బాలమ్మ ఉన్నారు.

## స్వర్ణాంధ్ర స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు



నార్పల,(జనం రిపోర్టర్ ): చైతన్య కాలనీ మినీ అంగన్వాడి కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ భారతి మేడం ,సూపర్వైజర్



సునాలిని ,కోఆర్డినేటర్ లావణ్య ,అంగన్వాడి కార్యకర్త జరీనా బేగం, మరియు తల్లులు ,పిల్లలు పాల్గొన్నారు .కార్యక్రమంలో ముఖ్యంగా ర్యాలీ చేయడమైనది. మరియు మొక్కలు నాటడం జరిగింది .పరిసరాలు పరిశుభ్రం చేయడం జరిగింది. తల్లులందరితో పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది

## అవార్డు అందుకున్న మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు





పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు పట్టణంలోని బ్రాడీపేట సిపిఎం ఆఫీస్ నందు శనివారం గ్రేస్ ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ విల్సన్ పాల్ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజలకు సేవలు అందిస్తున్న వారిని గుర్తించి అవార్డు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ,ట్రెజరీ చిలకపాటి సింహాద్రి , ఎన్ పి ఏ పోలీస్ ప్రభాకర్ రావు డ్రగ్ యగనిస్ట్ ప్రెసిడెంట్ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అవార్డు తీసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉమాశంకర్ మాట్లాడుతూ మేము చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందించిన గ్రేస్ ఫౌండేషన్ చైర్మన్ పాలు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు మా అన్నదాతలకు, రక్తదాతలకు మమ్మల్ని ఆదరిస్తున్న ప్రజలకు టీం సభ్యులకు అంకితం అంకితమిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను పొన్నూరులోని ప్రముఖులు అభినందించారు.

## శివాలయంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రము



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతినెల మూడవ శనివారం చేపట్టిన స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర భాగంగా పెదకాకాని శ్రీ మల్లేశ్వర దేవస్థానంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో అన్నదాన భవనము,ఆలయ పరిసరాలు శుభ్రం చేసినట్లు తెలియజేశారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో ఆలయ ఉప కమిషనర్ తో పాటు దేవస్థానం అర్చక స్వాములు, వేద పండితులు, కార్యాలయ సిబ్బంది, భక్తులచే స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

## బాల్య వివాహాలు జరిపితే చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోబడును....

### - అంతర్గాం తహశీల్దార్, నోడల్ అధికారి తూము రవీందర్ పటేల్...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 15. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మద్దిర్యాల గ్రామం చెందిన మైనర్ బాలిక వివాహమును తహశీల్దార్ కార్యాలయం లో తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ కౌన్సిలింగ్ తో నిలిపివేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గం తాసిల్దార్, నోడల్ అధికారి తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ.. మాకు1098 చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చిన సమాచారం మేరకు, తేదీ10-ఫిబ్రవరి -2025న. డి సి పి యు ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి, 1098 కో-ఆర్డినేటర్ ఉమాదేవి , డి సి పి యు సిబ్బంది శ్రీనివాస్, సి హెచ్ ఎల్ సూపర్వైజర్ రమాదేవి మద్దిర్యాల గ్రామానికి వెళ్లి అమ్మాయి మైనర్ కావడం వలన బాల్య వివాహం చేయడం చట్ట విరుద్ధమని తెలిసి,అమ్మాయిని రెస్క్యూ చేసి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. ఆ అమ్మాయి తల్లికి, అమ్మాయికి కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల అమ్మాయికి 18 సంవత్సరాలు నిండకుండా వివాహం జరుపబోమని హామీ మేరకు, సి డబ్ల్యూ సి వారు తల్లికి అప్పగించడం జరిగినది.తరువాత అమ్మాయి తల్లి ఇచ్చిన హామీని ఉల్లంఘించి వివాహం జరపడానికి సిద్ధమయ్యారు అనే సమాచారం మేరకు, స్థానిక అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి సమాచారం ఇవ్వడం జరిగింది. అనంతరం తహశీల్దార్ రవీందర్ పటేల్ ఆదేశాల మేరకు తల్లిదండ్రులను అంతర్గాం తహశీల్దార్ కార్యాలయం కు పిలిపించి, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డీసీపీయూ సిబ్బంది, సఖి కేంద్రం సిబ్బంది సమక్షంలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కౌన్సిలింగ్ ఫలితంగా అమ్మాయి తల్లిదండ్రులు బాల్య వివాహమును నిలుపుదల చేయడం జరిగింది.ముఖ్యంగా బాల్యవివాహ నిరోధక చట్టం-2006, గురించి చట్టం అతిక్రమిస్తే విధించే శిక్షల గురించి, చిన్న వయసులో వివాహం జరపడం వలన ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను వివరించడం జరిగింది. బాల్య వివాహనిరోధక చట్టం ను అతిక్రమించే వివాహం జరిపినట్లయితే రూ. 1,00,000/- ల జరిమానా తో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడును అని అలాగే కళ్యాణ లక్ష్మి వంటి ప్రభుత్వ పథకాలకు అర్హులు కారు అని తెలపడం జరిగింది. వరుడు పై మైనర్ ను వివాహం చేసుకున్నట్లయితే పోక్సో చట్టం ప్రకారం శిక్ష విధించబడుతుంది అని, అంతర్గం తాసిల్దార్ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తూము రవీందర్ పటేల్, అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట్, ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు, డిసిపియు టీమ్ మెంబర్ శ్రీనివాస్, సిహెచ్ఎన్ సిబ్బంది సంతోష్, కల్పన, సఖి కేంద్రం సిబ్బంది కవిత, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంజలి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డైమండ్ ఫుడ్ కోర్ట్..

## జనరల్ ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్ ):నవాబ్ పేట్ మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ ఫుడ్ కోర్ట్,జనరల్ అండ్ ఫాన్సీ స్టోర్లను చేవెళ్ల కాలే యాదయ్య శనివారం ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి మాట్లాడారు.వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా హోటల్ నిర్వహిస్తే వ్యాపారంలో రాణించవచ్చని చెప్పారు.అవకాశాలను సృష్టించుకుంటూ స్వయం ఉపాధి పొందేలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు.ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన ముందుగా డైమండ్ ఫుడ్ కోర్ట్,యాజమాని మాధారం విట్టల్,కిష్టయ్య,జనరల్ అండ్ ఫాన్సీ స్టోర్ యజమాని ఊరడి మధు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాథోడ్ గీత సింగ్,ఏఎంసి డైరెక్టర్స్ కందద నర్సింహా రెడ్డి, మహమ్మద్ ఖధీర్, రాజశేఖర్ రెడ్డి,నాయకులు మేడిపల్లి వెంకటయ్య,సామ వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,శాంతకుమార్,అంజయ్య, సిద్ధారెడ్డి,మల్లేశం,జనర్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.టి కాలనీ లో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలి...



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 15. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు ,రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జె.అరుణశ్రీ శనివారం వివిధ డివిజన్లలో పర్యటించి పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. 15వ డివిజన్ ఎస్ టి కాలనీ లో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలని,ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. 18వ. డివిజన్ హనుమాన్ నగర్ లో కొత్తగా యుజిడి నిర్మించిన నేపథ్యంలో శిథిలమైన రోడ్డును పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాడుకలో లేని మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరగా, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అల్లూరు రోడ్డులో పెద్ద కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు.నీటి సౌకర్యం కల్పించి సులబ్ మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డ్ గా ఉపయోగపడుతున్న స్థలాన్ని, అప్పగించ వలసిందిగా ఎన్టిపిసి అధికారులకు లేఖ రాయడంతో పాటు ఆ స్థలంలో డి ఆర్ సి సి కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. అనంతరం 39వ. డివిజన్ మాతంగి కాలనీ సందర్శించారు.కాలుష్యం కారణంగా బావుల్లో నీరు కలుషితమయిన నేపథ్యంలో మంచి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కాలనీలో అందుబాటులో ఉన్న పంపిణీ లైన్లను మెయిన్ లైన్ తో త్వరగా అనుసంధానించి, సాధ్యమయినంత త్వరగా రక్షిత మంచి నీరు సరఫరా చేయాలని ఆదేశించారు.ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట ఇ ఇ రామన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, నాగ భూషణం ,సూపర్ వైజర్ సారయ్య ,శశి తదితరులు ఉన్నారు.

## ఆరంగి గ్రామంలో

## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ త్రాగు నీటి బోరు ఏర్పాటు.




ఎటపాక (జనం రిపోర్టర్ ):ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ జమాల్ ఖాన్ శనివారం ఒడిస్సా రాష్ట్రంలోని మల్కనగిరి జిల్లా చిత్రకొండ బ్లాక్ ఆరంగి గ్రామంలో ప్రజల సౌకర్యార్థం మసీదు ఆవరణలో త్రాగునీటిబోరును ఏర్పాటు చేయడం జరిగింది. వేసవికాలం సమీపిస్తున్న నేపథ్యంలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున ప్రజల అభ్యర్థన మేరకు త్రాగునీటి బోరు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలకు మంచినీటి బోరును సద్వినియోగం చేసుకోవాలని నీ రు చాలా విలువైనదని వ్యర్థం చేయరాదని బోరును మంచిగా వినియోగించుకొని మరమ్మతులకు గురికాకుండా తగిన సూచనలు పాటిస్తూ త్రాగునీరు సమస్యను నుండి తమను తాము కాపాడుకోవాలని ఈ సందర్భంగా కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమల్ ఖాన్, ఖలీల్, ఉస్మాన్ ఖాన్, అబ్దుల్ షేక్ ,షాకీర్, షేక్ అబ్దుల్ రెహమాన్ జెకె సిటీ సభ్యులు ఎస్కే షాజహాన్ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు అమలు కై చలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి...

### చిలుక శంకర్ జిల్లా నాయకులు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ....



రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం:ఫిబ్రవరి 15. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఐ,ఎం-ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగాశనివారం ఎన్టిపిసి లోని సోలార్ ప్లాంట్ వద్ద చలో హైదరాబాద్ పోస్టర్ల ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎం-ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్. మాట్లాడుతూ... కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు 2500. రూపాయలు, 500. గ్యాస్ సిలిండర్ కచ్చితంగా అందరికీ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, గృహజ్యోతి పథకం కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని అర్హులందరికీ వర్తింప చేయాలి, ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలము 5 లక్షల ఇంటి నిర్మాణ సహాయం , ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలము వెంటనే అమల్లోకి తీసుకురావాలి, యువ వికాసం పేరిట విద్యార్థులకు ఇస్తున్న రూపాయలు ఐదు లక్షల విద్య భరోసా కార్డు పథకాన్ని వెంటనే ప్రారంభించాలి, చేయూత పథకం కింద నెలకు 4000 పింఛన్ ఇచ్చే కార్యక్రమాన్ని అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలి, తదితర డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం పూనుకోవాలని అన్నారు. హామీల అమలుకు పోరాటం తప్ప మరో మార్గం లేదని అందుకే ఫిబ్రవరి 20న. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ రాయమల్లు ,ఎం రమేష్ ,ఎం కుమార్, అజయ్ ,విజయ్, శ్రీనివాస్ ,బాలరాజు. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరు ఆర్టీసీ డిపోలో స్వచ్ఛత సేవ కార్యక్రమం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని ఆర్టీసీ డిపోలో శనివారం స్వచ్ఛత సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రజిత కుమారి పాల్గొని సిబ్బంది చేత ప్రమాణం చేయించారు. డిపో ప్రాంగణంలో పరిసర ప్రాంతాలలో ఎటువంటి వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుతామని ప్రతిజ్ఞ పూనారు. స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నూరు శాతం అమలు చేస్తామని వారు తెలిపారు.

## ఘనంగా హజరత్ సయ్యద్ షా రాజావలి గందోత్సవం..

## వెండి దర్గాను ఊరేగింపుగా తీసుకెళ్లిన కల్లు గీత డిపార్ట్మెంట్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్



అమరచింతలో(జనం రిపోర్టర్ ): వెలసిన అతి పురాతనమైన హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా 414 ఉర్సు ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం రాత్రి గొల్లగేరి నుండి గంధోత్సవం ఊరేగింపు వైభవంగా ప్రారంభమైంది. టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, గీతా కార్మిక విభాగం రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజ్ గౌడ్ గారు హజరత్ వెండి దర్గాను తలపై పెట్టుకుని ఊరేగింపుగా తీసుకువచ్చి దర్గాకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్ మున్సిపాలిటీ అధ్యక్షులు అరుణ్ కుమార్ దర్గా కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.శనివారం ఉర్సు ఉత్సవాలు లో భాగంగా ఖావాలి, చదర్ ఊరేగింపు కార్యక్రమలు ఉంటాయిని నిర్వహకులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు దర్గా ప్రాంగణంలో కృష్ణా మహేష్ బాబు ఫ్యాన్స్ జాతీయాధ్యక్షులు శ్రీ ఖాదర్ ఘోరీ గారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డివి రాఘవులు ను గెలిపించండి




ఎటపాక ఫిబ్రవరి (జనం రిపోర్టర్ ):- ప్రజా సమస్యలపై పోరాడే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు ని గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ కోరారు. మాజీ సమితి ప్రెసిడెంట్ ఇరపా శ్రీ రాములు 19వ వర్ధంతి సభ జి హరనాథ్ అధ్యక్షతన ఎర్రబోరు లో జరిగింది. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం, గిరిజనుల కోసం నీతి గా నిజాయితీ గా కడ వరకు పని చేసిన ఇరపా శ్రీ రాములు లాంటి నేతలను ఆదర్శం తీసుకొని ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ప్రస్తుతం ప్రజా సమస్యలపై ప్రస్థావించేందుకు ఏపీ అసెంబ్లీ లో కమ్యూనిస్ట్ నేతలు లేకపోవడం పెద్ద లోటుగా ఉందన్నారు. సమస్యలపై శాసన మండలి లో నిబద్ధతతో నిరంతరం గళమెత్తే పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. కాబట్టి పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు ని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డి వి రాఘవులు కి వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు, మర్లపాటి నాగేశ్వరావు, పి వెంకట్, జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు పి బాలకృష్ణ, ఇరపా అజయ్, ఇరపా సత్యం, బుద్దుల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదాబ్ రెస్టారెంట్ ప్రారంభించిన పామేన భీమ్ భరత్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : చేవెళ్ల (జనం రిపోర్టర్ ):చేవెళ్ల మున్సిపల్ పరిధిలో నిర్వాకులు ఎండీ అజర్, ఎండీ ముస్తఫాలు నూతనంగా ఏర్పాటు చేసిన ఆదాబ్ రెస్టారెంట్ ను శనివారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వ్యాపార రంగాల్లో అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగలన్నారు. భోజన ప్రియులకు రుచికరమైన పదార్థాలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, మాజీ సర్పంచులు శైలజాఆగిరెడ్డి, రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జుకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ వార్డ్ మెంబర్ మల్గారి మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ముగిసిన పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమం.



పొన్నూరు(జనం రిపోర్టర్ ):అంగనవాడి కేంద్రాలలోని 0-6 వయసు గల చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రారంభించిన పోషణ్ భీ పడాయి భీ కార్యక్రమం శనివారంతో ముగిశాయి. పొన్నూరు జడ్పీ పాఠశాలలో, నేతాజీ నగర్ జడ్పీ పాఠశాలలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో సూపర్వైజర్లు పద్మావతి, శేషమ్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొని అంగన్వాడి కేంద్రాలలో ప్రతి చిన్నారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి విద్య, ఆరోగ్యం, మానసిక ఎదుగుదలకు తీసుకోవలసిన కార్యక్రమాలపై శిక్షణ ఇచ్చారు.అంగన్వాడి కేంద్రాల బలోపేతమే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. 0-6 సంవత్సరాలు కలిగిన



చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఆరోగ్యం ఆటపాటలతో కూడిన విద్య, అలానే గర్భిణీ ,బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించటం ప్రభుత్వ పథకాల విస్తృత పరిచే విధంగా శిక్షణ ఇచ్చారు. ప్రత్యేకంగా అంగవైకల్య పిల్లలను గుర్తించి చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్రాల బలోపేతానికి ప్రతి కార్యకర్త విధిగా కృషి చేయాలని తెలిపారు.

## ప్రతి ఒక్కరు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రకు సహకరించండి.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు చిట్టినేని వెంకట్రావు పార్క్ లో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో చెరువు ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలు



ముళ్ళపొదలు తొలగించారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించి స్వచ్ఛ పొన్నూరుకు సహకరించాలని కమిషనర్ రమేష్ బాబు కోరారు.

## పందిళ్లపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం



వేటపాలెం ఫిబ్రవరి 15 ( జనం రిపోటర్ ) మండల పరిధిలోని పందిళ్లపల్లి లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ టీ. మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగముగా చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సూచనల మేరకు పందిళ్ళపల్లి లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ ప్రారంభం చేసే ముందు పరిశుభ్రత మీద ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ర్యాలీలో భాగంగా గ్రామస్తులకు పరిశుభ్రత మీద అవగాహన కల్పించారు. రాబోయే రోజుల్లో పరిసరాలని మరింత పరిశుభ్రంగా ఉంచుకోవడానికి పాటించవలసిన సూచనలను తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోకి ఎన్డీఏ కూటమి నాయకులు టిడిపి పందిళ్ళపల్లి గ్రామ అధ్యక్షులు పేరిశెట్ల బాలచంద్ర, జనసేన నాయకులు ఆర్ కే నాయుడు, పసుపులేటి సాయి, దోగుపర్తి లలిత్ కుమార్, చెరుకూరి లోకేష్ మరియు టిడిపి నాయకులు గుత్తి లింగమూర్తి, బాలసుబ్రమణ్యం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



# పులుమామిడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక మండల పార్టీ అధ్యక్షులు అంతమొల్లా దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో..!!

### బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షునిగా సులిగే రాఘవేందర్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్(జనం రిపోర్టర్ ): నవాబుపేట్ మండల పరిధిలోని పులు మామిడి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా గ్రామ కమిటీ ని ఏర్పాటు చేసిన సందర్భంగా నూతనంగాగ్రామ బి ఆర్ ఎస్ పార్టీఅధ్యక్షులు అయినటువంటి సులిగే



రాఘవేందర్ ను నియమించిన అటువంటి బిఆర్ఎస్ పార్టీ నవాబు పేట్ మండల అధ్యక్షులు అంతమోల్ల దయాకర్ రెడ్డి, పార్టీ ముఖ్య సలహాదారు మందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం శాంత్ కుమార్ అన్నారు. ఈరోజు నవాబ్ పేట మండలము పులుమామిడి గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన కమిటీ కి అభినందనలు తెలియజేస్తూ రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదే అని కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.పులు మామిడి గ్రామ కమిటీ అధ్యక్షులుగా సులిగే . రాఘవేందర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా అమృత్ రెడ్డి, డి. సురేష్ ,ఉపాధ్యక్షులుగా యు .అమరేందర్, ఎండి ఇబ్రహీం ,ప్రధాన కార్యదర్శిగా చిన్నోళ్ల రవీందర్ రెడ్డి, కార్యదర్శిగా శ్రీకాంత్, ఎల్. లక్ష్మణ్, కోశాధికారిగా మణిందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఎల్. సాయికుమార్ ,సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎండి షాబాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అనంతయ్య, బీసీ సెల్ అధ్యక్షులుగా జి .లక్ష్మయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి .అఫ్రోజ్ ఖాన్ ,రైతు అధ్యక్షులుగా ఉరడి .శేఖర్, యువజన విభాగం అధ్యక్షులుగా ఎండి సాదక్ ,అధికార ప్రతినిధులుగా ఎస్. రవి, మహిళా విభాగం అధ్యక్షులుగా షాహిదాబేగం ,కార్యవర్గ సభ్యులుగా మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, ప్రభాకర్ ,చరణ్, ఫిర్దోసా?న్ ,శ్రీనివాస్, శివ శంకర్ రెడ్డి తో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు దాన అనిల్ కుమార్ ,సీనియర్ నాయకులు పర్మ రెడ్డి ,బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపిని వీడి పసుపు కండువా కప్పుకున్న ఎంపీపీ రేణుక కామరాజు



మడకశిర (జనం రిపోర్టర్ ):పట్టణంలోని విశ్రాంతి భవనంలో అగళి మండలం ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ హేమంత రాజు వైసీపీ పార్టీకి రాజీనామా చేసి మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వాటితోపాటు ఎంపీటీసీలు నాగరాజు ,సురేష్, సీనియర్ నాయకులు గోవిందప్ప, వీరితోపాటు దాదాపు నూరు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమాల తిప్పేస్వామి



తెదేపా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి చెందుతున్న చూసి మడకశిర నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృష్ణార్జునలుగా కలిసి అభివృద్ధి మార్గంలో నడిపిస్తురని క్రమంలో పార్టీలో చేరామని అగళి మండలం ఎంపీపీ రేణుక కామరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అగళి జడ్పిటిసి సభ్యులు ఉమేష్, గురుమూర్తి స్వామి, కన్వీనర్లు కుమార్ స్వామి,లక్ష్మీనారాయణ, మద్దనకుంటప్ప,గణేష్, మాజీ సింగల్ విండో శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నరసింహప్ప బసవరాజు, సర్పంచ్ నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, నాగరాజు, నరేష్ కన్నా, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, కె ఎన్.పల్లి సురేష్ , శివప్ప, సౌకత్ ,మంజు చరణ్, నాయకులు పాల్గొన్నారు.

# 11 మండలాలు క్షౌరవృత్తి దారుల ఆధ్వర్యంలో నూతన సంఘం ఏర్పాటు




రాజవొమ్మంగి,(జనం రిపోర్టర్ ):అడ్డతీగల లో పదకొండు మండలాల క్షౌరవృత్తిదారులు ఆధ్వర్యంలో నూతన సంఘం ఏర్పాటు చేశారు అందులో భాగంగా శ్రీ దుర్గా భవాని నాయి బ్రాహ్మణ నూతన కమిటీ ప్రెసిడెంట్ వేపాడ సోమ శేఖర్ వైస్ ప్రెసిడెంట్ మల్లువలస సాయి గణేష్ కోశాధికారి మల్లువలస.రాజ్ కుమార్ సెక్రటరీ విషనగిరి. వెంకటరమణ జాయింట్ సెక్రటరీ కింతాడ నాని బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజుల బాబు పండుగకు 11 మండలాల నుండి వచ్చిన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులతో మీటింగ్ ఏర్పాటు జరిగింది ఈ కార్యక్రమంలో రంప చోడవరం నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ నరవరపు రాంబాబు మాట్లాడుతూ స్వతంత్రం రాక ముందు నుండి గిరిజన ప్రాంతంలో క్షౌరవృత్తి నమ్ముకొని జీవనం సాగిస్తున్న కానీ మా బతుకులు మారలేదు మాకు సరైన ఉపాధి లేదని మౌలిక సదుపాయాలు కూడా లేక ఇబ్బంది పడుతున్నామని ఏజెన్సీలో క్షౌరవృత్తిదారుల సంఘం నీ ఏర్పాటు చేసుకుందామని ప్రతిపాదించారు, సంఘ సభ్యులందరూ ఆమోదించారు రంపచోడవరం 11 మండలాలు క్షౌరవృత్తి దారుల సంఘం కన్వీనర్ కమిటీ తాటితూరి శ్రీనివాస్ ( కన్వీనర్ ) రాజవొమ్మంగి మండలాలు కన్వీనర్ కమిటీ సభ్యులు .రాజకుమార్ రంపచోడవరం మండలం ముమ్మిడివరపు దుర్గా ప్రసాద గంగవరం మండలంమళ్ళిమోగ్గాలా కృష్ణ భగవాన్ దేవీపట్నం మండలం మలువలస సాయి గణేష్ అడ్డతీగల కూనవరపు వెంకటేశ్వరరావుమండా వెంకట వీర్రాజు కూనవరం మండలం వేసాను శ్రీనివాసరావు ఎటపాక మండలంఎనిమిది మందితో కార్యవర్గం ఏర్పడ్డది ఈ కార్యక్రమంలో మల్లువలసరాంబాబు మల్లువలసనాగేశ్వరావు ముఖ్యఅతిథిగా కాకినాడ సంఘ జిల్లా అధ్యక్షులు వేపాడ శ్రీనివాసరావు,మల్లువలసశ్రీనివాసరావు మల్లువలస త్రిమూర్తులు మల్లువలస. ఉదయ్ భాస్కర్ తాటితూరి నాగకృష్ణ కృష్ణా రాజు సతీష్, సత్తిబాబు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ప్రభుత్వ వైద్యశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం.



పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ ఫిరోజ్ ఖాన్ వైద్య సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రత చేశారు. అనంతరం డాక్టర్ షేక్ ఫిరోజ్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. వైద్య



సిబ్బందితో కలిసి వైద్యశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం రోగులకు స్వర్ణ- ఆంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రియదర్శిని ,రేష్మ , హుస్సేన్ , హరికృష్ణ, శ్రీకృష్ణ ,సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోండి ప్రత్యేక అధికారి కె రాజ దెబోరా




వేటపాలెం, ఫిబ్రవరి 15 ( జనం రిపోర్టర్): పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేక అధికారి కె రాజ దెబోరా అన్నారు. మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్




కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ మాట్లాడుతూ ప్రతినెల 3వ శనివారం న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాలన్నీ స్వచ్ఛంగా మారినప్పుడే ఆంధ్ర రాష్ట్రం స్వచ్ఛందంగా మారుతుందని తెలిపారు. అలాగే స్వచ్ఛ దివస్ లో భాగంగా గ్రామంలోని సెయింట్ ఆన్స్ విద్యార్థులచే మానవహారం గా ఏర్పడి పల్లెలను పరిశుభ్రతకు నెలవుగా మారుస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో పలుచోట్ల చెత్తను తొలగించి క్లోరినేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే కుందేరు ప్రాంతంలో ఉన్న చెత్త సంపద కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారు చేయుటకు చర్యలు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి అన్నం శ్రీనివాసరావు, చల్ల రెడ్డిపాలెం పంచాయతీ కార్యదర్శి వి. రామ్మోహన్ రావు, దేశాయిపేట పంచాయతీ సెక్రటరీ టి వెంకటేశ్వరరావు చల్ల రెడ్డి పాలెం సచివాలయం టు సెక్రటరీ వినయ్ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డెబ్భై ఏళ్ల నాటి శుక్రవారపు గిరిజన సంత.. ఆధారపడ్డ ఎన్నో గ్రామాలు..




వేలేరుపాడు (జనం రిపోర్టర్ ): పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, సూపర్ మార్కెట్ల రాకతో సంతల సంఖ్య క్రమంగా తగ్గిపోతుంది. గ్రామాల్లో వారపు సంతలు జరుగుతున్నప్పటి వేలేరుపాడు మండల కేంద్రంలో గత డెబ్బై ఏళ్లుగా ప్రతి శుక్రవారం జరిగే గిరిజన సంతపైనే ఆధారపడ్డ గ్రామాలు నేటికీ ఎన్నో ఉన్నాయని చెప్పవచ్చు.ఏలూరు జిల్లా కుక్కునూరు, వెలేరుపాడు ఏజెన్సీ మండలాల్లో ప్రత్యేకమైన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజనులు జీవనం సాగిస్తున్నారు. ఇక్కడి గిరిజనుల జీవన విధానంలో వారపు సంత ఒక ప్రత్యేకమని చెప్పవచ్చు. వెలేరుపాడు మండల కేంద్రంలో శుక్రవారం ఈ వారపు సంత గిరిజనుల సందడితో కళకళలాడుతూ సందడి వాతావరణం నెలకొంటుంది. చుట్టూ ప్రక్కల ఉన్న గిరిజనులు కిలోమీటర్ల కొద్ది మోసుకొచ్చిన కొండ చీపుర్లు, పనస పండ్లు,పాలపండ్లు,తాటి టేగలు, ఉసిరికాయలు వంటి సేకరించిన అటవీ ఉత్పత్తులను, కొండపోడులో పండించిన పంటలతో పాటుగా వెదురుతో తయారు చేసిన చాటలు, బుట్టలు, గంపలను సంతలో అమ్ముకొని వారానికి సరిపడా వారికి కావాల్సిన నిత్యవసర వస్తువులను కొనుక్కుంటూ జీవించేవారు. గిరిజనులు సేకరించే అటవీ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండటంతో గిరిజన సంతలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు ఆరోజు వారపు సంత ఒక చిన్న పట్టణాన్నే తలపిస్తుంది చాలా రద్దిగా ఉంటుంది, ఇసుక వేస్తె రాలనంతా జనాభా, ఇంకా ఆ ఒక్క రోజే లక్షల్లో వ్యాపారం జరుగుతుంది, వ్యాపారస్తులకు సంక్రాంతి ముందుగానే వచ్చినంత సంతోషం గా ఉంటుంది,ఈ సంతలో కూరగాయల విక్రయాలు, ఇంటికి అవసరమయ్యే అన్ని రకాల సామగ్రి దొరుకుతుం డడంతో దశాబ్దల కింద వెలిసిన ఈ వారాంతపు సంతకు నేటికి ఆదరణ తగ్గడం లేదు. వారాంతపు సంతలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తున్నది. ఎక్కడ సంత ఉంటే అక్కడ నిత్యావసరాలు, వస్తువులు విక్రయిస్తూ ఎంతో మంది ఉపాధి పొందుతున్నారు. గది అద్వాన్స్, అద్దె వ్యాపార వాణిజ్య పన్నులు, విద్యుత్ బిల్లుల భారం లేకపోవడంతో చాలామంది వ్యాపారులు వారాంతపు సంతలకే మొగ్గు చూపుతున్నారు. ఈ సంతలో తాజా కూరగాయలు లభ్యం అవుతుండడంతో ఒక కుటుంబానికి వారానికి సరిపడా కూరగాయలను ఒకేసారి కొనుగోలు చేస్తున్నారు. వేలేరుపాడు మండల ప్రజలే కాకుండా ఇతర మండలాల నుంచి రైతులు కూరగాయలు అమ్మేందుకు వస్తున్నారు. పెద్ద రైతులు సైతం తమ పంటలను ఇక్కడే అమ్ముతున్నారంటే సంతలో ఏ స్థాయిలో విక్రయాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. రైతుల పొలాల నుంచి నేరుగా సంతకు తాజా కూరగాయలను తీసుకొచ్చి విక్రయిస్తారు. ప్రజలకు కూడా దూరా భారంతోపాటు వ్యయప్రయాసలు తప్పుతుండటంతో ఇక్కడే కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా సంతలు జనంతో కిక్కిరిస్తున్నాయి. చిరు వ్యాపారులతోపాటు రోడ్లపై కూరగాయలు విక్రహించే వారే సంత రోజు ఐదు వేలకు పైన వ్యాపారం జరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా వేలేరుపాడు మండలంలోని వారపు సంతకు భలే క్రేజ్ ఉన్నది. పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, షాపింగ్ మాల్స్‌కు దీటుగా ఇక్కడ అన్ని రకాల సరుకులు, వస్తువులు లభిస్తాయి. ఏజెన్సీలోనే అతిపెద్ద సంతగా దీనికి పేరున్నది. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ సంతలో సరసమైన ధరలకే నాణ్యమైన సామగ్రి లభిస్తుండడంతో వేలేరుపాడు మండలం నుంచే కాకుండా కుక్కునూరు, వి.ఆర్ పురం, కూనవరం , తోటపల్లి,కడియం, చింతూరు, జంగారెడ్డిగూడెం, అశ్వారావుపేట, తాడేపల్లిగూడెం పట్టణాలకు చెందిన వ్యాపారులతో పాటుగా ఇతర చుట్టుపక్కల జిల్లాల ప్రజలు ఇక్కడికి వస్తుంటారు. శుక్రవారం ఒక్కరోజే ఈ సంతలో లక్షల్లో లావాదేవీలు జరుగుతాయి.కేవలం కూరగాయలే కాకుండా గుండుపిన్ను మొదలుకొని గృహోపకరణాలు, నిత్యావసరాలు, మటన్, చికెన్, చేపలు, దుస్తులు, వ్యవసాయ పనిముట్లు, పెండ్లిళ్లు, పేరంటాలకు అవసరమయ్యే అన్ని రకాల వస్తువులు ఒకేచోట లభిస్తుండటంతో సంతలు పూర్వ వైభవాన్ని చాటుకుంటున్నాయి. గ్రామాల్లో నివసించే ఎక్కువ శాతం పేద, మధ్య తరగతి ప్రజలకు తక్కువ ధరలకే కావాల్సిన వస్తువులు లభిస్తున్నాయి దీంతో వ్యాపారం బాగా జరుగుతుంది. ప్రధానంగా మండల కేంద్రాలు, పెద్ద పంచాయతీల ప్రధాన కూడళ్లలో ఏర్పాటైన వారాంతపు సంతల్లో రైతులు, కూలీలు అవసరమయ్యే వస్తువులను కొనుగోలు చేస్తుంటారు. పూర్వకాల ఆచార సంప్రదాయాలతో నడుస్తున్న వారపు సంత ఆదివాసి జీవన విధానంలో బాగమయింది. మైదాన ప్రాంత సంతల్లో అమాయక ఆదివాసీ గిరిజనులు మోసపోయే అవకాశాలు ఉన్నందున ఇక్కడి గిరిజనుల మధ్య గిరిజన ప్రాంతంలోనే గిరిజన సంత అభివృద్ధికి నాయకులు అధికారులు కృషి చేస్తే గిరిజనులతో పాటు గిరిజనేతరల కూడా ఉపాధి పెరుగుతుందని, చిరు వ్యాపారులకు ఈ సంత ఎంతో ఉపాధి కల్పిస్తుంది. ఇక్కడ చిరు వ్యాపారులకు షెడ్లు నిర్మిస్తే బాగుంటుంది. మండల పరిసర ప్రాంత ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.



### సంతకు మంచి ఆదరణ..

వ్యాపారపరంగా వేలేరుపాడు సంతకు మంచి ఆదరణ ఉంది. శుక్రవారం ఒక్కరోజే లక్షల్లో లావాదేవీలు జరుగుతాయి. సంతలో కూరగాయల మార్కెట్ జోరుగా నడుస్తాయి. చిరువ్యాపారులతోపాటు రోడ్లపై కూరగాయలు విక్రయించే వారే సంత రోజు వేలల్లో వ్యాపారం చేస్తారు. ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు వేలాది మందితో వేలేరుపాడు మండల కేంద్రం కిక్కిరిసిపోతుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH